

ప్రజా పాలన ఎలా చేయాలో చంద్రబాబు తెలుసుకోవాలి

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 301 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, ఆదివారం 14-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



ఐటీ, రక్షణ, ఫార్మా రంగాల్లో కలిసి పని చేద్దాం

### అప్పుడు జగన్ చెప్పిందే

## ఇప్పుడు చంద్రబాబు చెబుతున్నారు

### ప్రకటనల్లో మోదీ, పవన్ కల్యాణ్ ఫొటోలు చిన్నగా మారాయి

విశాఖపై జగన్ చెప్పిన మాటలను చంద్రబాబు కాపీ కొడుతున్నారన్న గుడివాడ అమర్నాథ్

ప్రభుత్వ ప్రకటనల్లో లోకేశ్ ను మాత్రమే ప్రమోట్ చేస్తున్నారని ఆరోపణ

విశాఖపట్నం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రకటనలు వైసీపీ అధినేత జగన్ గతంలో చెప్పిన మాటలనే పోలి ఉన్నాయని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శించారు.



విశాఖపట్నం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రకటనలు వైసీపీ అధినేత జగన్ గతంలో చెప్పిన మాటలనే పోలి ఉన్నాయని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. విశాఖను రాష్ట్రానికి 'గ్రోత్ ఇంజన్'గా అభివరి?ంచింది మొట్టమొదట జగన్ అని ఆయన గుర్తుచేశారు. 2014-19 మధ్య అధికారంలో మిగతా 2లో

### పరస్పర ఆరోపణలు పక్కనపెట్టి కాలుష్యంపై చర్చిద్దాం



పరస్పరం ఆరోపణలు చేసుకోవడం పక్కనపెట్టి.. వాయు కాలుష్యంపై అధికార, విపక్ష సభ్యులు కలిసి సభలో సమగ్ర చర్చ జరపాలని కోరారు.

న్యూఢిల్లీ: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికార, విపక్షాలు కలిసికట్టుగా కృషి చేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విన్నవించారు. పరస్పరం ఆరోపణలు చేసుకోవడం పక్కనపెట్టి.. వాయు కాలుష్యంపై అధికార, విపక్ష సభ్యులు కలిసి సభలో మిగతా 2లో

### జరీబు, గ్రామ కంఠం భూముల సమస్యలకు

## పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాం

### 15 రోజుల్లో నిర్ణయం తీసుకుంటాం : మంత్రి నారాయణ

రాజధాని అమరావతి ప్రాంతంలో జరీబు.. గ్రామ కంఠం భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి 15 రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.

రాయపూడిలోని సీఆర్డీఏ కార్యాలయంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అధ్యక్షతన త్రిమెన్ కమిటీ సమావేశం శనివారం జరిగింది.



రాజధాని అమరావతి ప్రాంతంలో జరీబు.. గ్రామ కంఠం భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి 15 రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.రాయపూడిలోని సీఆర్డీఏ కార్యాలయంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అధ్యక్షతన త్రిమెన్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. మిగతా 2లో

## సీఎం రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారు



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని, ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్ బాల్ ఆడుతున్నారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు
- సింగరేణి కార్మికులకు ఇండ్లు బాగుచేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారని ధ్వజమెత్తారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని, ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్ బాల్ ఆడుతున్నారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు.సింగరేణి కార్మికులకు ఇండ్లు బాగుచేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి మిగతా 2లో

### వారసత్వ అధ్యయనాల్లో రాష్ట్రాన్ని

## అగ్రభాగంలో నిలుపుదాం

### కార్పొరేట్ కంపెనీల కోసమే విత్తన బిల్లు

### ఐటీ, రక్షణ, ఫార్మా రంగాల్లో కలిసి పనిచేద్దాం

### జర్మనీ పార్లమెంట్ బృందంతో డిప్యూటీ సీఎం భట్టి

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తోపాటు రక్షణ, ఫార్మా రంగాల్లో జర్మనీతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

ఐటీ, రక్షణ, ఔషధ రంగాల్లో పెట్టుబ డులకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు.

నైపుణ్యం కలిగిన మానవ వనరులను జర్మనీకి పంపడంతోపాటు అక్కడి ప్రముఖ లోహ, కార్ల తయారీ రంగాల్లో కలిసి పనిచేసేందుకు రెడీగా ఉన్నామని చెప్పారు.

భట్టి విక్రమార్క, మంత్రి డి.శ్రీధర్‌బాబుతో ప్రజాభవన్ లో జర్మనీ పార్లమెంటరీ బృందం భేటీ అయ్యింది.

జర్మనీ, భారత్ నడుమ సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహబంధం భవిష్యత్‌లో మరింత పటిష్టంగా ముందుకు సాగాలని డిప్యూటీ సీఎం అన్నారు.

'ఐటీ రంగానికి హబ్‌గా పేరొందిన హైదరాబాద్ జర్మనీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉంది.



'తెలంగాణ రైజింగ్ 2047'విజన్ డాక్యుమెంట్‌ను జర్మనీ పార్లమెంటు బృందానికి భట్టి, శ్రీధర్‌బాబు అందజేశారు. సైబర్ సెక్యూరిటీ, నైపుణ్యం కలిగిన మానవ వనరులకు సంబంధించి తాము రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం కోరుకుంటున్నట్టు జర్మనీ పార్లమెంటు బృందం ప్రతినిధులు వెల్లడించారు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తోపాటు రక్షణ, ఫార్మా రంగాల్లో జర్మనీతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఐటీ, రక్షణ, ఔషధ రంగాల్లో పెట్టుబ డులకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులను జర్మనీకి పంపడంతోపాటు అక్కడి ప్రముఖ లోహ, కార్ల తయారీ రంగాల్లో కలిసి మిగతా 2లో

## సహకరించండి.



- ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి మరి కాసేపట్లో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.
- గోట్ ఇండియా టూర్‌లో భాగంగా లియోనల్ మెస్సీతో పాటు రోడ్రిగో, లూయిస్ హైదరాబాద్‌కు రానున్నారు.
- ఎయిర్‌పోర్ట్ నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లనున్నారు.

హైదరాబాద్: ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి మరి కాసేపట్లో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. గోట్ ఇండియా టూర్‌లో భాగంగా లియోనల్ మెస్సీతో పాటు రోడ్రిగో, లూయిస్ హైదరాబాద్‌కు రానున్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లనున్నారు. మిగతా 2లో

### సాంకేతికత, పరిశ్రమల్లో భారత్ స్వావలంబన సాధించాలి



భారత్ కీలకమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తయారీలో సొంతంగా ఎదగాలని బిలియనీర్ ముఖేష్ అంబానీ అన్నారు.

భారత్ కీలకమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తయారీలో సొంతంగా ఎదగాలని బిలియనీర్ ముఖేష్ అంబానీ అన్నారు. దీనివల్ల దేశ భవిష్యత్తు పురోగతికి సవాళ్లుగా మిగతా 2లో

## యుద్ధం ఆపా!

ట్రంప్ నోట మళ్లీ అదే పాట

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ అదే పాట పాడారు. 'భారత్, పాక్ దాదాపుగా పూర్తిస్థాయి యుద్ధానికి దిగాయి. కల్పించుకుని దాన్ని నివారించా' అన్నారు.



న్యూయార్క్, పెన్సిల్వేనియా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ అదే పాట పాడారు. 'భారత్, పాక్ దాదాపుగా పూర్తిస్థాయి యుద్ధానికి దిగాయి. కల్పించుకుని దాన్ని నివారించా' అన్నారు. ఆయన ఇలా చెప్పుకోవడం ఇది దాదాపు 70వ సారి కావడం విశేషం! మిగతా 2లో

### భారత్‌కు సేవ చేసేందుకు ఎదురుచూస్తున్న

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ భారత్‌లో అడుగుపెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నది. త్వరలోనే శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించనున్నది.



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ భారత్‌లో అడుగుపెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నది. త్వరలోనే శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించనున్నది. మిగతా 2లో

## వైసీపీవి పిచ్చి ప్రేలాపనలు



- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం రివ్యూ మీటింగ్‌లు పెడుతూ రాష్ట్రాన్ని రావణ కాష్టం నుంచి గట్టెక్కించి మళ్లీ గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు.
- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో దాదాపు 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి వారి కెరీర్‌కు భరోసా ఇచ్చారన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం రివ్యూ మీటింగ్‌లు పెడుతూ రాష్ట్రాన్ని రావణ కాష్టం నుంచి మిగతా 2లో

### 'సాక్ష్యాలతో నిర్ధారిత దుర్వినియోగం లేదా

## అశక్తత' అవసరం

### ఇది న్యాయవ్యవస్థను బెదిరించే ప్రయత్నమే

### న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ముప్పుగా మారుతున్నాయి

### మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకున్నారు

### జాగ్రత్తగా ఉండాలన్న సందేశాన్ని పంపే ప్రయత్నమే ఇది

న్యాయవ్యవస్థను భయపెట్టేలా, రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తూ సెక్యులరిజం పేరుతో న్యాయమూర్తులపై దాడులు జరుగుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

హిందూ విశ్వాసాలకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తిపై అభిశంసన పిటిషన్‌కు ప్రయత్నించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఆయన పేర్కొన్నారు.

శబరిమల ఆలయంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం మార్చినపుడు దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెలువడ్డాయని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు.

ఆ తీర్పు వల్ల సామాజిక అశాంతి చెలరేగినా.. అప్పట్లో ఏ న్యాయమూర్తిపైనా అభిశంసన ప్రతిపాదన తీసుకురాలేదని తెలిపారు.

కేవలం తీర్పుపై న్యాయపరమైన పునఃపరిశీలన మాత్రమే జరిగిందని పేర్కొన్నారు.



శబరిమల ఆలయంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం మార్చినపుడు దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెలువడ్డాయని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు

న్యాయవ్యవస్థను భయపెట్టేలా, రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తూ సెక్యులరిజం పేరుతో న్యాయ మూర్తులపై మిగతా 2లో

### అర్ధరాత్రి 1.42 గంటలకే మెసేజ్ అంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం




- యూటీసీ - ఐఎస్‌టీకి తేడా తెలియదా?
- వైఎస్ వివేకా హత్య కేసులో పాఠకులను తప్పుదారి పట్టించేందుకు ఈనాడు కథనం
- కిరణ్ యాదవ్ ఫోన్ నుంచి వైఎస్ అర్జున్ రెడ్డి ఫోన్‌కు మెసేజ్‌పై వక్రీకరణ

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో పాఠకులను తప్పుదారి పట్టించేందుకు పచ్చ పత్రిక ఈనాడు కుతంత్రాలను కొనసాగిస్తూనే ఉందని వైఎస్సార్‌సీపీ నేత గడికోట శ్రీకాంత్‌రెడ్డి గురువారం విమర్శించారు. మిగతా 2లో

## సాంకేతికత, పరిశ్రమల్లో భారత్ స్వావలంబన సాధించాలి

మారే భౌగోళిక రాజకీయ పరిస్థితులను ఎదుర్కోవచ్చని తెలిపారు.పండిట్ దీన్‌దయాళ్ ఎనర్జీ విశ్వవిద్యాలయానికి చెందిన 13వ స్నాతకోత్సవంలో మాట్లాడిన ఆయన.. మనదేశం 8 శాతం వృద్ధితో వేగంగా దూసుకుపోతున్నది. మిగిలిన ప్రపంచం విశ్వాసం కోల్పోతున్న సమయంలో భారత్ మరింత ఆశ, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తోంది. దశాబ్దం క్రితం దేశంలోని అన్ని ప్రాంతాలు వైబ్రంట్ గుజరాత్ గురించి మాట్లాడాయి.ప్రస్తుతం ప్రపంచమంతా వైబ్రంట్ ఇండియా గురించి మాట్లాడుతోంది. భౌగోళిక రాజకీయ పరిస్థితులు భారత్ భవిష్యత్తు పురోగతికి సవాళ్లను సృష్టించాయి. ఇలాంటి సమస్యలు ఎదురైనపుడే మనం కీలక టెక్నాలజీ, పరిశ్రమల విభాగంలో ఆత్మ నిర్భర్, స్వావలంబనగా మారాలని ముఖేష్ అంబానీ అభిప్రాయపడ్డారు. ముఖేష్ అంబానీ నిర్దిష్ట భౌగోళిక సవాళ్లను పేర్కొనకపోయినప్పటికీ, అనేక దేశాలకు ప్రస్తుతం ముఖ్యమైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం పెద్ద సమస్యగా మారింది.ప్రపంచ సరఫరా గొలుసులలో ఎక్కువ భాగాన్ని, అనేక ముఖ్యమైన ఖనిజాల(ఎలక్ట్రానిక్స్, బ్యాటరీలు, చిప్స్ మొదలైన వాటికి ఉపయోగించే వాటి)పై చైనా నియంత్రణ ఉంది. దీనివల్ల ఇతర దేశాలు చైనాపై ఎక్కువగా ఆధారపడక తప్పట్లేదు. దేశాల మధ్య సంబంధాలు ప్రతికూలంగా మారితే ఇది ప్రమాదకరం కావచ్చని అంబానీ పేర్కొన్నారు.

## యుద్ధం ఆపా!

పెన్సిల్వేనియాలోని మౌంట్ పోకోనో వద్ద తన మద్దతుదారులను ఉద్దేశించి ట్రంప్ పాలు గొప్పలకు పోయారు. 'గత 10నెలల్లోనే నేను ఏకంగా 8 యుద్ధాలను ఆపాను. కొసావో, సెర్బియా, ఇండో-పాక్, ఇజ్రాయెల్, ఇరాన్, ఈజిప్ట్, ఇథియోపి యా, ఆర్మేనియా, అజర్ బైజాన్' అంటూ ఏకంగా జాబితానే ఏకరువు పెట్టారు. 'ఇప్పుడు కంబోడి యా, థాయ్ లాండ్ తలపడుతున్నాయి. రేపు ఆ దేశాధినేతలకు కాల్ చేయబోతున్నా. ఇలాంటి ప్రకటనలు నేనుగాక ఇంకెవరు చేయగలరు?' అంటూ గొప్పలకు పోయారు. సోమాలియా, అఫ్ఘానిస్థాన్ వంటి మూడో ప్రపంచ దేశాల నుంచి వలసలకు శాశ్వతం ఫుల్ స్టాప్ పెట్టానని చెప్పుకొచ్చారు. నార్వే, స్వీడన్, డెన్మార్క్ లాంటి దేశాల నుంచి అమెరికాకు రారెందుకంటూ వాపోయారు. గత ఏప్రిల్ లో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో 26 మంది అమాయక పర్యాటకులను పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు విచక్షణారహిత కాల్పులతో పొట్టన పెట్టు కోవడం, అందుకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి దాయాది పీచమణచడం తెలిసిందే. చివరికి పాక్ కాళ్ల బేరానికి రావడంతో శాంతి కుదిరింది. అదంతా తన ఘనతేనని అప్పట్లోనే ట్రంప్ చెప్పు కున్నారు. అదేమీ లేదని భారత్ అప్పుడే కొట్టిపారేసింది. కేవలం ఇరు దేశాల చర్చలతోనే సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని స్పష్టం చేసింది.

## భారత్‌కు సేవ చేసేందుకు ఎదురుచూస్తున్న

ఈ మేరకు ఎలాన్ మస్క్ చేసిన ట్వీట్ ఊహాగానాలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. కొద్దిరోజుల్లోనే సేవలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన సంకేతాలను పంపారు. సోషల్ మీడియా వేదికగా కేంద్రమంత్రి జ్యోతిరాధిత్య సింధియా చేసిన ట్వీట్‌కు స్పందిస్తూ.. 'స్టార్‌లింక్'తో భారత్‌కు సేవ చేసేందుకు ఎదురుచూస్తున్నాను' అని స్పందించారు. కేంద్ర ప్రభుత్వంతో స్టార్‌లింక్ బృందం చర్చలు జరుపుతున్న నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్నది.స్టార్‌లింక్‌కు చివరి దశ అనుమతి రావాల్సి ఉన్నది. ఇదిలా ఉండగా.. ఇటీవల కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో స్టార్‌లింక్ వైస్ ప్రెసిడెంట్ లారెన్ డ్రేయర్ ఇటీవల ఢిల్లీలో భేటీ అయ్యారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు శాటిలైట్ ఆధారిత కనెక్టివిటీని విస్తరించడం ప్రయత్నంలో భాగంగా చర్చలు జరిపినట్లుగా సింధియా చెప్పారు. సంప్రదాయ నెట్‌వర్క్ అందుబాటులో లేని చోట్ల శాటిలైట్ ఇంటర్నెట్ కీలకం కానుందన్నారు. దేశవ్యాప్తంగా హై-స్పీడ్ ఇంటర్నెట్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని లారెన్ డ్రేయర్ తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారు

డబ్బులు లేవు కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వీజ=ఎ=ణ లో సీఎం ప్రాక్టీస్ చేయడానికి ఫుట్ బాల్ కోర్టు కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అప్పు తెచ్చుకుంటే తప్ప జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అప్పు తెచ్చుకుంటే తప్ప జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు కానీ పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదన్నారు.స్థానిక సంస్థల్లో పార్టీ గుర్తులు ఉండవని స్థానిక సంస్థల ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయన్నారు. నిధులు వస్తాయని అభిప్రాయం ఉంటుంది. ప్రభుత్వం ఉన్నా కూడా కాంగ్రెస్ పార్టీ 50 శాతం సీట్లు కూడా గెలవలేదని గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిచారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవాలన్నారు.

## సహకరించండి.

రాత్రి 7 గంటల వరకు ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే ఉండనున్నారు. ఈ నేపథ్యంలో ఫలక్‌నుమా ప్యాలెస్ వద్ద హైదరాబాద్ సీపీ సజ్జానార్ భారీ భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎయిర్‌పోర్టు నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్ వరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. ప్యాలెస్‌లో సుమారు 250 మంది మెస్సీని కలుస్తారని, వారందరికి ముందుగానే క్యూ ఆర్ కోడ్ పాస్‌లు ఇచ్చామని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫలక్ నుమా ప్యాలెస్‌లో మెస్సీని కలవనున్నట్లు తెలిపారు. రెండు గంటల పాటు మెస్సీ ప్యాలెస్‌లో ఉంటారని తెలిపారు. గతంలో బెంగాల్‌లో చోటుచేసుకున్న సంఘటనల నేపథ్యంలో భద్రతను మరింత పటిష్టం చేశామన్నారు.

## వైసీపీవి పిచ్చి ప్రేలాపనలు

గట్టెక్కించి మళ్లీ గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో దాదాపు 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి వారి కెరీర్‌కు భరోసా ఇచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చెప్పినట్లుగా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. గత అమెరికా పర్యటనలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఒక్క రోజు మాత్రమే చేసి మిగతా రోజుల్లో పరిశ్రమల కోసమే కృషి చేశారని చెప్పుకొచ్చారు.లోకేష్ ఇటీవల మూడు రోజుల్లోనే గూగుల్,, ఆడోబ్, ఇన్‌టెల్, ఓపెన్ ఏఐ సహా దాదాపు 18 ప్రపంచ దిగ్గజ కంపెనీల సీఈఓలతో సమావేశమై పెట్టుబడుల కోసం రాష్ట్రానికి ఆహ్వానించారన్నారు. భారత జీడీపీ కంటే ఎక్కువ మార్కెట్ క్యాప్ ఉన్న కంపెనీతో కూడా చర్చలు జరుపుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ కంపెనీల యజమానులతో లోకేష్ సమావేశం కావడం జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు కేవలం ఈర్ష్యతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు.

## అర్ధరాత్రి 1.42 గంటలకే మెసేజ్ అంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం

అందుకోసం తనదైన శైలిలో వక్రీకరణకు, దుష్ప్రచారానికి తెగబడుతోందని పేర్కొన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా, అధికారికంగా ఉత్తర్వుల కాపీ అందకుండా.. సీబీఐ దర్యాప్తునకు పాక్షిక అనుమతి వార్తను ప్రచురిస్తూ, తప్పుడు సమయాన్ని ముద్రించి పాఠకులకు అనుమానాలు కలిగేలా చేయాలని కుట్ర పన్నిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసును మరింత లోతైన దర్యాప్తునకు సీబీఐని ఆదేశించాలన్న సునీత పిటిషన్‌పై వెలువడిన పాక్షిక అనుమతి వార్తను 'ఉత్తర్వుల కాపీ అందకుండానే' వక్రీకరించే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. అర్ధరాత్రి 1.42 గంటలకే హత్య వార్త మెసేజ్ కిరణ్ యాదవ్ మొబైల్ ఫోన్ నుంచి అర్జున్‌రెడ్డి మొబైల్ ఫోన్‌కు వెళ్లిందని పాఠకుల మనస్సుల్లో విషబీజాలు నాటేందుకు ఎల్లో మీడియా కథనాన్ని ప్రచురించిందన్నారు. యూనివర్సల్ టైమ్ కోఆర్డినేటెడ్(యూటీసీ) కాలమానానికి, భారతీయ కాలమానం అయిన ఇండియన్ స్టాండర్డ్ టైమ్ (ఐఎస్‌టీ)కి తేడా కూడా గుర్తించకుండా విష ప్రచారానికి పాల్పడుతుండడాన్ని శ్రీకాంత్‌రెడ్డి ఎండగట్టారు. ఈ అంశంపై పచ్చపత్రిక దుష్ప్రచారాన్ని ఆయన మీడియాకు వివరించారు.

## ప్రజా పాలన ఎలా చేయాలో చంద్రబాబు తెలుసుకోవాలి

దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ జరిగింది. అక్టోబర్ 10వ తేదీ నుండి ప్రతి నియోజకవర్గంలో ఉద్యమంలా సాగిన ఈ కార్యక్రమంలో ప్రజలు స్వఛ్ఛందంగా పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 4 లక్షల 25 వేల సంతకాలు సేకరించగా, రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలు దాటాయి. ఈ నెల 15వ తేదీన కోటి సంతకాల ప్రతులను పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపనున్నాము. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లాలోని ప్రతీ వైసీపీ నాయకులు, ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ప్రజా నిర?యానికి వ్యతిరేకంగా టీడీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర?యం తీసుకుంది. మరో 6 కోట్లు ఖర్చు చేస్తే మిగిలిన మెడికల్ కాలేజీలు పూర్తవుతాయి. 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకోవడం కాదు, ప్రజా పాలన ఎలా చేయాలో చంద్రబాబు తెలుసుకోవాలి.

## ఐటీ, రక్షణ, ఫార్మా రంగాల్లో కలిసి పని చేద్దాం

ఐటీ, రక్షణ, ఫార్మా రంగాల్లో జర్మనీతో కలిసి పని చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జర్మనీ పార్లమెంట్ బృందం ప్రజాభవన్‌లో భట్టి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో సమావేశమైంది. ఈ సందఠరేగా భట్టి మాట్లాడుతూ పెట్టుబడులు పెట్టాలని, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని జర్మనీ బృందానికి భరోసా ఇచ్చారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులను జర్మనీకి పంపడానికి, మెటలర్జీ, కార్ల తయారీ రంగంలో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఫ్యూచర్ సిటీలోని స్కిల్ వర్సిటీలో జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైబర్ సెక్యూరిటీకి అత్యంత ప్రాధాన్యమిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు జర్మనీ పార్లమెంట్ బృందంతో చెప్పారు. సైబర్ ఫిషింగ్‌ను అరికట్టడానికి బెస్ట్ ఏఐ టూల్స్‌ను వినియోగిస్తున్నామన్నారు.

## వారసత్వ అధ్యయనాల్లో రాష్ట్రాన్ని అగ్రభాగంలో నిలుపుదాం

పనిచేసేందుకు రెడీగా ఉన్నామని చెప్పారు.భట్టి విక్రమార్క, మంత్రి డి.శ్రీధర్‌బాబుతో శుక్రవారం ప్రజాభవన్ లో జర్మనీ పార్లమెంటరీ బృందం భేటీ అయ్యింది. జర్మనీ, భారత్ నడుమ సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహబంధం భవిష్యత్‌లో మరింత పటిష్టంగా ముందుకు సాగాలని డిప్యూటీ సీఎం అన్నారు. 'ఐటీ రంగానికి హబ్‌గా పేరొందిన హైదరాబాద్ జర్మనీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉంది. ఫ్యూచర్ సిటీలో నిర్మిస్తున్న స్కిల్స్ వర్సిటీలో జర్మన్ భాషా విభాగం ఏర్పాటు ద్వారా జర్మనీలో ఉద్యోగ, అవకాశాలు మెరుగవుతాయి'అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.సైబర్ సెక్యూరిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ దూరదృష్టితో 'సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. 'సైబర్ సెక్యూరిటీ రంగంలో లోతుగా అధ్యయనం చేస్తున్నాం. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సైబర్ సెక్యూరిటీ కోసం ప్రత్యేకంగా రెండు ఫ్లోర్లు కేటాయించాం. జిల్లాల్లో కూడా సైబర్ సెక్యూరిటీ బృందాలను ఏర్పాటు చేయడంతో ఆర్థిక నేరాలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి'అని మంత్రి వివరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047'విజన్ డాక్యుమెంట్‌ను జర్మనీ పార్లమెంటు బృందానికి భట్టి, శ్రీధర్‌బాబు అందజేశారు. సైబర్ సెక్యూరిటీ, నైపుణ్యం కలిగిన మానవ వనరులకు సంబంధించి తాము రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం కోరుకుంటున్నట్టు జర్మనీ పార్లమెంటు బృందం ప్రతినిధులు వెల్లడించారు. తెలంగాణలో జర్మనీ పెట్టుబ డులు, బోష్ వంటి ప్రసిద్ధ కంపెనీల కార్యకలాపాలకు సంబంధించిన అంశాలు ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చాయి. ప్రతిభావంతులైన విద్యార్థులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులకు తెలంగాణలో కొదవలేదని జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందం కితాబునిచ్చింది. జర్మన్ పార్లమెంట్‌లో క్రిస్టియన్ డెమోక్రాటిక్ యూనియన్ ప్రతినిధి జోసెఫ్ ఓస్టర్ ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించారు. భేటీలో ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిత్తల్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్‌కో సీఎండీ హరీశ్, ప్రణాళిక శాఖ సెక్రెటరీ బుద్ధ ప్రకాశ్ జ్యోతి, అసెంబ్లీ సెక్రటరీ నర్సింహాచార్యులు పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విత్తన బిల్లు ముసాయిదాను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ బిల్లు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉండి, రైతుల ప్రయోజనాలను కాలరాస్తుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎలాంటి ట్రయల్స్ లేకుండా విదేశీ విత్తనాలు దేశంలోకి రావడం, నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు లేకపోవడం, రాష్ట్రాలకు విత్తన ధరలపై నియంత్రణ అధికారం లేకుండా పోవడం, సాంప్రదాయ రైతు విత్తన హక్కులకు రక్షణ లేకపోవడం వంటి తీవ్ర లోపాలున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లు దేశీయ విత్తనభద్రత, సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేస్తుందని హెచ్చరించారు. రైతులు, రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు, రాజకీయ పార్టీలతో చర్చించకుండా ఈ బిల్లును రూపొందించడం సరికాదని, వెంటనే ఆపివేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పార్టీ తరఫున సుదీర్ఘ ఫీడ్‌బ్యాక్‌తోపాటు సవరణలు సైతం కేంద్రానికి పంపినట్టు తెలిపారు. నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు గరిష్ట ఉత్పత్తి మేరకు నిర్దిష్ట సమయంలో నష్టపరిహారం అందేలా కఠిన నిబంధనలు పెట్టాలని, రాష్ట్రాల అధికారాలను కాపాడాలని సూచించారు. త్వరలో మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి కేంద్రానికి మరిన్ని సూచనలు పంపనున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. వారసత్వ అధ్యయనాల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్ర మార్క అన్నారు. గురువారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్ ఆర్డీ)లో జరిగిన 'దక్షిణ భారతదేశ నాణేలు మరియు ఆర్థిక వ్యవస్థ' అనే అంశంపై న్యూ మిస్ మ్యాటిక్స్ సొసైటీ ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్‌లో ఆయన ప్రసంగించారు. వారసత్వ ఆధారిత పరిశోధనకు తెలంగాణ ప్రభు త్వం కట్టుబడి ఉందన్నారు. పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో మన రాష్ట్రాన్ని శాస్త్రీయ అధ్యయనం, సంస్కృతి సంరక్షణ హబ్‌గా తీర్చిదిద్ద డంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉందన్నారు.

## 'సాక్ష్యాలతో నిర్ధారిత దుర్వినియోగం లేదా అశక్తత' అవసరం

దాడులు జరుగుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హిందూ విశ్వాసాలకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తిపై అభిశంసన పిటిషన్‌కు ప్రయత్నించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఆయన పేర్కొన్నారు.శబరిమల ఆలయంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం మార్చినపుడు దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెలువడ్డాయని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఆ తీర్పు వల్ల సామాజిక అశాంతి చెలరేగినా.. అప్పట్లో ఏ న్యాయమూర్తిపైనా అభిశంసన ప్రతిపాదన తీసుకురాలేదని తెలిపారు. కేవలం తీర్పుపై న్యాయపరమైన పునఃపరిశీలన మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. అలాగే ఓ మాజీ సీజేఐ హిందూ భక్తుల విశ్వాసాన్ని కించపరిచేలా చేసిన వ్యాఖ్యలపై కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అదే ఆ మాజీ సీజేఐపై న్యాయవాది విమర్శలు చేస్తే మాత్రం అన్ని రాజకీయ పార్టీలు ఖండించాయని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి చర్యలు తీసుకుని రాజకీయ పార్టీలు.. ఇప్పుడు హిందూ ఆలయానికి చెందిన భూమిలో దీపం వెలిగించడం, సంప్రదాయాలను పాటించడం భక్తుల హక్కు అని తీర్పు ఇచ్చిన మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకున్నారని మండిపడ్డారు.ఆ తీర్పునకు ప్రతిగా డీఎంకే నేతృత్వంలోని ఇండియా కూటమి ఎంపీలు 120 మందికిపైగా న్యాయమూర్తి అభిశంసనకు నోటీసులు ఇవ్వడం రాజకీయ బెదిరింపులేనని స్పష్టం చేశారు.భారత రాజ్యాంగం ప్రకారం న్యాయమూర్తిని తొలగించాలంటే 'సాక్ష్యాలతో నిర్ధారిత దుర్వినియోగం లేదా అశక్తత' అవసరమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కేవలం ఒక తీర్పు నచ్చలేదన్న కారణంతో ఇంపీచ్‌మెంట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ బెదిరింపేనని అన్నారు. హిందూ సంప్రదాయాలు, విశ్వాసాలపై కేసుల్లో తీర్పులు ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్న సందేశాన్ని పంపే ప్రయత్నమే ఇదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలు న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ముప్పుగా మారుతున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. రాజకీయ పక్షపాతం లేకుండా న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పనిచేయాలంటే సంస్థాగత మద్దతు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆలయ వ్యవహారాలను భక్తులే స్వయంగా నిర్వహించుకునేలా సనాతన ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటు అవసరమని స్పష్టం చేశారు. రాజకీయ జోక్యం లేకుండా, మతపరమైన వ్యవహారాలు శాంతియుతంగా సాగేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు.ప్రముఖ తమిళ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు సుబ్రహ్మణ్య భారతికి భారతరత్న పురస్కారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. సుబ్రహ్మణ్య భారతి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' లో ఓ పోస్ట్ పెట్టారు. సుబ్రహ్మణ్య భారతి భారతరత్నకు అన్ని విధాలా అర్హుడని పవన్ పేర్కొన్నారు.చెన్నైలో పెరిగిన తాను, సుబ్రహ్మణ్య భారతి జీవితం నుంచి మూడు ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. "1) మాతృభూమి పట్ల నిర్భయమైన నిబద్ధత, 2) మాతృభాషపై ప్రేమ, 3) బహుభాషా నైపుణ్యాలు, ఇతర భాషల పట్ల గౌరవం.. ఈ మూడు విషయాలు ఆయన నుంచి నేర్చుకోవాలి. ఆయన నిజంగా భారతరత్నకు అర్హుడు" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.మరోవైపు, హరీశ్ శంకర్ డైరెక్షన్ లో పవన్ కల్యాణ్ నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం నుంచి 'దేఖ్లేంగే సాలా' అనే ఫస్ట్ సింగిల్‌కు సంబంధించిన ప్రోమో ఇప్పటికే అంచనాలను పెంచేసింది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ పాటను విశాల్ దద్లానీ ఆలపించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించగా, దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. పూర్తి పాటను డిసెంబర్ 13న విడుదల చేయనున్నారు.ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రిగా రాజకీయాలతో బిజీగా ఉన్నప్పటికీ, పవన్ కల్యాణ్ ఈ సినిమా షూటింగ్ కోసం సమయం కేటాయించడం పట్ల గతంలో చిత్రబృందం ప్రశంసలు కురిపించింది.పోలవరం మండలంలోని ఐదు గ్రామాలకు చెందిన రహదారుల సమస్యలపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కథనంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురువారం స్పందించారు. ఈ ఐదు గ్రామాలు.. గవరవరం, గంగన్నగూడెం, తిమ్మన కుంట, కృష్ణంపాలెం ఏడువాడల పాలెం రహదారుల నిర్మాణం కోసం రూ. 7.40 కోట్ల నిధులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంజూరు చేశారు. దీంతో ఈ గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## అప్పుడు జగన్ చెప్పిందే ఇప్పుడు చంద్రబాబు చెబుతున్నారు

ఉన్నప్పుడు విశాఖ ప్రాధాన్యతను గుర్తించని చంద్రబాబు, ఇప్పుడు కొత్తగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.ఇనోసిస్, టీసీఎస్ వంటి ఐటీ దిగ్గజాలు విశాఖకు రావడానికి జగన్ ప్రభుత్వ కృషే కారణమని అమర్నాథ్ తెలిపారు. పరిశ్రమల రాక అనేది నిరంతర ప్రక్రియ అని, దానిని తమ ఘనతగా కూటమి ప్రభుత్వం చెప్పుకుంటోందని ఆరోపించారు.ప్రభుత్వ భూముల కేటాయింపుపైనా అమర్నాథ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సత్వ, కపిల్ వంటి రియల్ ఎస్టేట్ సంస్థలకు వేల కోట్ల విలువైన భూములను అతి తక్కువ ధరకే ఎందుకు కట్టబెడుతున్నారు? మీకు నచ్చిన వారికి రూపాయికే భూములు ఇస్తారా?" అని ప్రశ్నించారు. గుజరాత్‌లో ఎకరా భూమిని లూలూ సంస్థ కోట్లకు కొనుగోలు చేస్తే, ఏపీలో మాత్రం అత్యంత చౌకగా ఇస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ ప్రకటనల్లోనూ లోకేశ్ ను ప్రమోట్ చేయడానికే ప్రజాధనాన్ని వాడుతున్నారని విమర్శించారు. "ప్రకటనల్లో ప్రధాని మోదీ, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటోలు చుక్కల్లా మారాయి. పరిశ్రమల శాఖ మంత్రి ఫొటో కూడా పెట్టడం లేదు" అని దుయ్యబట్టారు. జగన్ విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించినప్పుడు విమర్శించిన మీడియా, ఇప్పుడు చంద్రబాబును ప్రశంసించడం రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. నగర పరిధిలో పెద్ద ఎత్తున భూ పందేరం నడుస్తుందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్ ధ్వ.జమెత్తారు. ఏపీలో రూపాయికి, అర్థ రూపాయికి భూ కేటాయింపులు చేస్తున్నారని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల్లో కూడా భూములు ఇలానే ఇస్తున్నారా? అని నిలదీశారు. కేవలం ఏపీలోనే రూపాయికి, అర్థ రూపాయికి భూ కేటాయింపులు జరుగుతున్నాయన్నారు. విశాఖపట్నం నుంచి మీడియాతో మాట్లాడిన గుడివాడ అమర్నాథ్.. ఏపీలో భూ పందేరంలో భాగంగానే ఈ తరహా కేటాయింపులు జరుగుతున్నాయని మండిపడ్డారు. తమ హయాంలో ఏ కంపెనీకి రూపాయికి భూములు ఇవ్వలేదన్నారు. ఇనోసీస్ లాంటి పెద్ద పరిశ్రమ వైఎస్సార్‌సీపీ హయాంలోనే వచ్చిందన్నారు. విశాఖ గురించి నాడు తమ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏం చెప్పారో.. నేడు చంద్రబాబు కూడా అదే చెబుతున్నారన్నారు. విశాఖ అనేది మన రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్ అని జగన్ ఏనాడో చెప్పారని, ఇప్పుడు అదే మాట చంద్రబాబు కూడా చెబుతున్నారన్నారు. 2014లో విశఖను చంద్రబాబు ఎందుకు గుర్తించలేకపోయారన్నారు. ' రాష్ట్రానికి పరిశ్రమల రావడం అనేది ఒక కంటిన్యూ ప్రాసెస్.శాఖకు ఇనోసీస్ లాంటి గొప్ప ఐటీ పరిశ్రమ తెచ్చిన ఘనత వైఎస్ జగన్‌ది. ఇనోసీస్ లాంటి సంస్థ విశాఖ వచ్చింది కాబట్టి మిగతా ఐటీ పరిశ్రమలు విశాఖ నగరానికి తరలివస్తున్నాయి.టిసిఎస్ విశాఖ రావడానికి జగన్ కృషి ఉంది. పెద్ద కంపెనీలకు భూమి ఇవ్వడంలో తప్పులేదు. రియల్ ఎస్టేట్ సంస్థలకు కారుచౌకగా భూములు కట్ట బెడుతున్నారు. సత్వ, కపిల్ వంటి రియల్ ఎస్టేట్ సంస్థలకు వేల కోట్ల భూములను తక్కువ రేటుకు ఎందుకు ఇస్తున్నారు?, మీకు నచ్చిన సంస్థలకు రూపాయి అర్ధ రూపాయికి ఇస్తామంటే ఎలా..?, సత్వకు ఇచ్చిన భూమిలో రెసిడెన్షియల్ అపార్ట్మెంట్లు, ఫ్లాట్స్ కట్టుకోమని ఎలా అనుమతులు ఇస్తారు?, రియల్ ఎస్టేట్ సంస్థలకు భూమి తక్కువ రేటుకు ఇవ్వడమే కాకుండా ప్రభుత్వ రాయితీలు ఇస్తారా?, లులు సంస్థ గుజరాత్ రాష్ట్రంలో ఎకరా భూమి కోట్లాది రూపాయలకు కొంటారు. మన రాష్ట్రంలో నామమాత్రపు ధరకు కట్టబెడతారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు. లోకేష్‌ను ప్రమోట్ చేయడం కోసం ప్రభుత్వ ధనంతో ప్రచారం చేస్తున్నారు. ప్రకటనల్లో కనీసం పరిశ్రమల శాఖ మంత్రి ఫోటో కూడా వేయడం లేదు. వైఎస్ జగన్ విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తానంటే మునిగిపోతుందని వార్తలు రాశారు. చంద్రబాబు విశాఖను అభివ ృద్ధి చేస్తానంటే ఆహా ఓహో అంటూ వార్తలు రాస్తున్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు లోకేష్ తో పాటు మోదీ, పవన్ కళ్యాణ్ ఫోటోలు వేసేవారు.. నేడు ప్రకటనల్లో మోడీ పవన్ ఫోటోలు చుక్కలా మారిపోయాయి' అని విమర్శించారు.

సమగ్ర చర్చ జరపాలని కోరారు. ప్రజల ఇక్కట్లు తీర్చడానికి ఇరుపక్షాలు కలిసి పని చేస్తాయన్న సందేశాన్ని ఇద్దామన్నారు. దేశవ్యాప్తంగా పెచ్చరిల్లుతున్న కాలుష్యంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ప్రధాన నగరాల్లో ప్రజలు విష వాయువు దుప్పటి కింద నివసిస్తున్నారని చెప్పారు. లక్షలాది మంది చిన్నారులు ఉపిరితిత్తుల జబ్బుల బారిన పడుతున్నారని, వారి భవిష్యత్తు దెబ్బతింటోందని అన్నారు. ప్రజలు క్యాన్సర్ పీడితులుగా మారుతున్నారని, వృద్ధులు శ్వాస సంబంధిత వ్యాధులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలుష్య సమస్యపై లోక్‌సభలో చర్చ చేపట్టాలని కోరారు. శుక్రవారం జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రజల పాలిట ప్రాణాంతకంగా మారిన కాలుష్యం రాజకీయ సిద్ధాంతపరమైన అంశం కాదని అన్నారు. ఈ సమస్యకు తక్షణమే పరిష్కార మార్గం కనిపెట్టాల్సిన అవసరం ఉందని తేల్చిచెప్పారు.

## జరీబు, గ్రామ కంఠం భూముల సమస్యలకు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాం

ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తో కలిసి మంత్రి నారాయణ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో సీఆర్డీఏ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, భూసేకరణ, రాజధాని రైతుల భూ సమస్యల పరిష్కారంపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ జరీబు, గ్రామ కంఠం భూముల సమస్యలకు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టామన్నారు. అందుకు సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ త్వరలోనే నివేదిక ఇవ్వనుందన్నారు. ఆ నివేదిక ఆధారంగా మరో 15 రోజుల్లో కీలక నిర్ణయం తీసుకుంటాని ప్రకటించారు. భూ సేకరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు వేచి ఉండడానికి రైతులు సుముఖతను వ్యక్తం చేయడం హర్షణీయమన్నారు. రాజధాని పట్ల వారికి ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.మరోవైపు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా సాగుతోందని మంత్రి నారాయణ తెలిపారు. ఇప్పటి వరకు 61,793 ప్లాట్ల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. కేవలం 7,628 ప్లాట్ల రిజిస్ట్రేషన్లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను కూడా త్వరగా పూర్తి చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఉండవల్లి రైతులకు ప్లాట్ల కేటాయింపు త్వరలో లాటరీ విధానం ద్వారా జరగనుందని ప్రకటించారు. ఆర్5 జోన్‌పై ప్రభుత్వ విధానంపై స్పష్టతనిస్తూ పారదర్శకమైన, న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవడానికి చట్టపరమైన అభిప్రాయం తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ వివరించారు. రాజధాని నిర్మాణంతో పాటు రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నెల్లూరు లో రాజకీయం రసవత్తరంగా మారింది. మేయర్ స్రవంతి పై అవిశ్వాస తీర్మానం నోటీసుల ఇచ్చిన విషయం తెలిసిందే.అయితే ఈ నెల 18న స్రవంతి అవిశ్వాసంపై కార్పొరేటర్లు ఓటు వేయనున్నారు. నెల్లూరు కార్పొరేషన్ లో మొత్తం 53 మంది కార్పొరేటర్లు ఉండగా గతంలో వైసీపీకి పూర్తి పట్టు సాధించింది. దీంతో వైసీపీ మేయర్‌గా స్రవంతి ఎంపిక అయ్యారు. అయితే స్రవంతిని అప్పటి వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బలపర్చారు. కానీ 2024లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత రాజకీయ సమీకరణాలు మారాయి. ప్రస్తుతం 40 మంది కార్పొరేటర్లు వరకూ టీడీపీ మద్దతు ఇస్తున్నారు. ఈ మేరకు మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు.ఈ నేపథ్యంలో టీడీపీ, వైసీపీ వ్యూహాలతో రక్తి కట్టిస్తున్నాయి. ఇటీవల ఐదుగురు కార్పొరేటర్లు వైసీపీ అధినేత జగన్ సమక్షంలో ఆ పార్టీలో చేరిపోయారు. అయితే టీడీపీ కూడా తన వ్యూహాలకు పదును పెట్టింది. దెబ్బతో వైసీపీలో చేరిన ఐదుగురు కార్పొరేటర్లలో ఇద్దరు మళ్లీ టీడీపీ గూటికి చేరారు. అంతేకాకుండా నెల్లూరు 42వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్‌ను ఆకర్షించింది. దీంతో ఆయన సైతం సైకిల్ ఎక్కేశారు. ఇప్పటికే 38 మంది కార్పొరేటర్లను తిరుపతి క్యాంపు కార్యాలయానికి తరలించింది. మరో ఇద్దరు కార్పొరేటర్ల చేరికతో టీడీపీ బలం 40కి చేరింది. మరోవైపు వైసీపీకి మద్దతు ఇస్తున్న కార్పొరేటర్లను కూడా ఆపార్టీ అధినేత జగన్ గోవాకు తరలించినట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ నెల 18న జరిగే అవిశ్వాసం తీర్మానం ఎపిసోడ్ సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపిస్తోంది. మరి కార్పొరేటర్లు ఏ పార్టీకి జై కొడతారో చూడాలి.మూడో రోజు ముషీరాబాద్ నియోజకవర్గం లోని అడిక్‌మెట్, నాగమయ్యకుంట బస్తీలలో పర్యటించి అనంతరం రాంనగర్ చౌరస్తాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. అడిగే వారు ఉంటే ఏ సమస్యకైనా ముందడుగు పడుతుందన్నారు. అందులో భాగంగానే సమస్యలపై నిలదీసేందుకు తాను ముందుకు వచ్చానని తెలిపారు. పేరుకు హైదరాబాద్‌లో ఉన్నామే తప్ప గ్రామాల్లో ఉన్న దానికంటే ఘోర పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. తాను వస్తున్నానని తెలిసి అంబర్‌పేటలో రాత్రికి రాత్రి రోడ్లు వేశారని, యాకత్‌పురాలో మంచినీటి కాలుష్య సమస్యను పరిష్కరించారని చెప్పుకోచ్చారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని పరిష్కరించలేదన్నారు.

## పరస్పర ఆరోపణలు పక్కనపెట్టి కాలుష్యంపై చర్చిద్దాం

సమగ్ర చర్చ జరపాలని కోరారు. ప్రజల ఇక్కట్లు తీర్చడానికి ఇరుపక్షాలు కలిసి పని చేస్తాయన్న సందేశాన్ని ఇద్దామన్నారు. దేశవ్యాప్తంగా పెచ్చరిల్లుతున్న కాలుష్యంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ప్రధాన నగరాల్లో ప్రజలు విష వాయువు దుప్పటి కింద నివసిస్తున్నారని చెప్పారు. లక్షలాది మంది చిన్నారులు ఉపిరితిత్తుల జబ్బుల బారిన పడుతున్నారని, వారి భవిష్యత్తు దెబ్బతింటోందని అన్నారు. ప్రజలు క్యాన్సర్ పీడితులుగా మారుతున్నారని, వృద్ధులు శ్వాస సంబంధిత వ్యాధులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలుష్య సమస్యపై లోక్‌సభలో చర్చ చేపట్టాలని కోరారు. శుక్రవారం జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రజల పాలిట ప్రాణాంతకంగా మారిన కాలుష్యం రాజకీయ సిద్ధాంతపరమైన అంశం కాదని అన్నారు. ఈ సమస్యకు తక్షణమే పరిష్కార మార్గం కనిపెట్టాల్సిన అవసరం ఉందని తేల్చిచెప్పారు. రాహుల్ విజ్ఞప్తిపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సానుకూలంగా స్పందించారు. కాలుష్యంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు. దీనిపై లోక్‌సభ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమయం కేటాయిస్తుందన్నారు. వందేమాతరం, ఎన్నికల సంస్కరణలపై ఉభయ సభల్లో ఇటీవల జరిగిన చర్చల సమయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వ వాదనల్లో పస లేదని నిరూపించామని రాహుల్ గాంధీ తెలిపారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత కూడా అయిన రాహుల్ శుక్రవారం పార్టీ ఎంపీలతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్షాల నుంచి ఎదురైన దాడితో ప్రభుత్వం ఒత్తిడికి గురైన ట్లుగా కనిపించిందన్నారు. 'వందేమాతరం, ఎస్ఐఆర్ అంశాలపై ఉభయసభల్లో తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. ఆ రెండు చర్చలలోనూ, మేము ప్రభుత్వ వాదనలను తిప్పికొట్టినందుకు సంతోషంగా ఉంది. ఎస్ఐఆర్ చర్చ సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కలవర పడ్డారని, పార్లమెంటులో దుర్భాషను కూడా ఉపయోగించారు'అని ఎంపీలతో భేటీ అనంతరం రాహుల్ మీడియాతో అన్నారు. ఓటు చోరీ అంశంపై ప్రభుత్వానికి ప్రమేయం ఉందన్న విషయం యావత్ దేశానికే తెలుసన్నారు. ఇండిగో సంక్షోభం, వాయు కాలుష్యం, కార్మిక చట్టాలు వంటి ప్రజా సమస్యలను ప్రస్తావించడంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతమైందన్నారు.వందేమాతరం, ఎన్నికల సంస్కరణల అంశాలపై పార్లమెంటు ఉభయ సభల్లో ప్రభుత్వ వాదనను ప్రతిపక్షాలు చిత్తు చేశాయని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. విపక్షాల దాడితో ప్రభుత్వం ఆత్మరక్షణలో పడిపోయి ఒత్తిడిని ఎదుర్కొందన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల నేపథ్యంలో.. కాంగ్రెస్ లోక్‌సభ ఎంపీలతో రాహుల్‌గాంధీ శుక్రవారం సమావేశమయ్యారు. వారితో మాట్లాడి వారి అభిప్రాయాలు తీసుకున్నారు. అనంతరం, పార్లమెంటు కాంప్లెక్స్ ఆవరణలో మీడియాతో మా ట్లాడుతూ, 150 ఏళ్ల వందేమాతరం, ఎస్ఐఆర్ ప్రక్రియలపై పార్లమెంటులో పోటాపోటీగా సాగిన చర్చ తనకు బాగా నచ్చిందని, అధికారపక్షం వాదనను తాము తుత్తునియలు చేశామన్నారు.

## మద్దిలేటి స్వామి దేవస్థానం ను దేవదాయ శాఖ ప్రధాన కార్యదర్శి పరిశీలన



**బేతంచర్ల డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్) :** బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి స్వామి ఆలయం ను దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీహరి జవహర్ లాల్ శనివారం పరిశీలించారు. దేవస్థానంలో భక్తులకు అందజేస్తున్న సేవలు, మౌలిక వసతులు మొదలగు వాటిని ఆయన క్షుణ?ంగా పరిశీలించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయులు మరియు వేద పండితులు ఘన స్వాగతం పలికి, శేష వస్త్రములు సమర్పించారు. ఆయన ఆలయంలో భక్తులకు ఎదురవుతున్న సమస్యలను ఆరా తీశారు. ఇందులో ఆలయంలో ప్రధానంగా సిబ్బంది కొరత, ఆలయ పరిసర ప్రాంతాల్లో మొబైల్ నెట్వర్క్ లేకపోవడం మరియు ఇంటర్నెట్ సదుపాయం లేకపోవడం వల్ల ఆన్లైన్ సేవలు, క్యాష్ లెస్ ట్రాన్సాక్షన్స్ వంటి సేవలు భక్తులకు సేవలు అందించడంలో సమస్యలుగా ఉన్నాయని వీటిపై అధికారులతో చర్చించి పలు సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు చేపడతామని ఆయన తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమము ను సద్వినియోగం చేసుకోండి

– తహసీల్దార్ నాగమణి



**బేతంచెర్ల డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** బేతంచర్ల పట్టణం లోని తహసీల్దార్ కార్యాలయం లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నాగమణి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ... 15.12.2025 (సోమవారం) న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు బేతంచెర్ల మండల పట్టణం లోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించబడుచున్నదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై, ప్రజల నుండి స్వీకరించబడిన అర్జీలను పరిశీలించి, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకొనబడునని ఆమె అన్నారు. కావున మండల పరిధిలోని ప్రజలందరూ తమ సమస్యలను నేరుగా సమర్పించి పరిష్కారం పొందుటకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా ఆమె తెలియజేశారు.

## టీడీపీ సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు సతీమణిని పరామర్శించిన ఎరిక్షన్ బాబు



**ఎర్రగొండపాలెం డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంలో మండల శనివారం రోజు టీడీపీ సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు సతీమణి అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు , ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి , టౌన్ అధ్యక్షులు పేరుమాల్ల. మల్లికార్జున , కొత్త మాసు సుబ్రహ్మణ్యం, మంత్రు నాయక్, వేగినాటి శీను,కేసనపల్లి మల్లికార్జున, తోట.మహేష్ నాయుడు, కంచర్ల. సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు చీదేళ్ళ. నాగేశ్వరావు మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాతవరం మండల సర్వసభ్య సమావేశం నేడే



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** డిసెంబర్ 14 ఆదివారం నాతవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు ముందుగా ఈనెల 10వ తేదీన ఈ సమావేశం జరగవలసి ఉండగా పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో వాయిదా వేసామని ఈ మేరకు డిసెంబర్ 14 ఆదివారం నాతవరం మండలం ఎంపీపీ సాగిన లక్షణామూర్తి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తున్నామని ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యే ఈ సమావేశమునకు సర్పంచులు ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలని కోరుచున్నారు

## 26 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణనికి శంఖుస్థాపన

టిడిపి ఇంచార్జి గూడూరి. ఏరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలో కొలుకుల రోడ్డు వద్ద నుండి సాయిబాబా గుడి దగ్గరకు 26 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు టెంకాయ కొట్టి శంఖుస్థాపన చేసిన యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ,మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి ,టౌన్ అధ్యక్షులు పేరుమాళ్ళ. మల్లికార్జున రావు,దొంతా. వెంకట్రావు, కంచర్ల. సత్యనారాయణ,మేడగం. సుబ్బారెడ్డి,చేదూరి. కిషోర్ మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీఠాధిపతులను కలిసిన శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ .



**యానాం డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుతూ రాష్ట్రంలో మానవాళి పాడిపంటలు- ఆయురారోగ్యాలు- సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ వివిధ రాష్ట్రాల పీఠాధిపతు లు శుక్రవారం పిఠాపురంలో పలు ఆలయాలను సందర్శించి శుక్రవారం సుంకరపాలెంకు సుమారు 130 వాహనాలలో యానాం చేరుకోగా వారిని శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ కలిసి శంకర్ రెసిడెన్సీ,కాపు కళ్యాణమండపం తదితర విశ్రాంతి గదులలో గొల్లపల్లి బసఏర్పాటు చేయడం జరిగింది. పీఠాధిపతులకు వారి బ ృందానికి పండ్లు ఫలహారాలు అందించి వారి ఆశీర్వాదం తీసుకున్న శాసన సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్.... పీఠాధిపతులు శనివారం గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు గొల్లపల్లి తెలిపారు....

## మునిసిపల్ కమిషనర్ రాఘవన్ తో శాసనసభ్యులు గొల్లపల్లి సమావేశం.



**యానం డిసెంబరు 13 అఖండ భూమి న్యూస్** కొన్నినెలలుగా సుమారు 2 కోట్ల 23 లక్షల రూపాయల అభివ ృద్ధి పనులకు ఎన్.ఐ.టి (నోటీస్ ఇన్వైటింగ్ టెండర్)వేయడానికి అధికారులు అనేక కారణాలు చెప్పుకుంటూ రావడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ రాఘవన్ కు శాసనసభ్యులు చెప్పగా రాఘవన్ ఎ.ఇ, జె.ఇ వర్క్ ఇన్స్పెక్టర్ల ను పిలిచి ఎమ్మెల్యే ఎల్.ఎ.డి నిధుల సివిల్ పనులు ఏదశలో ఉన్నాయో విశ్లేషించి, పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చిన రాఘవన్....ఎన్.ఐ.టి అనుమతులను తక్షణం చేయించి ప్రజాపనుల శాఖకు పంపించడం జరిగిందని అనంతరం టెండర్లు పిలవడం జరుగుతుందని శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు.

# ఘనంగా వికలాంగుల దినోత్సవం

**జగ్గంపేట డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం కాపు కళ్యాణ మండపంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతులను ఒక వేదికగా సమావేశం వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐ ఆర్ పి అప్పాన పెదకాపు కోఆర్డినేట్ చేసిన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఐ ఈ కోఆర్డినేటర్ గిరి ప్రసాద్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని మాట్లాడు తూ తల నుండి కాళ్ళ వరకు ఏదో ఒక అవయవం బాగున్నటువంటివారు డిజబులిటీగా 21 రకాలవారిని గుర్తించి నా రు 1992 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి వికలాంగుల కొరకు ప్రత్యేక దినం ఏర్పాటు చేయగా 2006 సంవత్సరంలో అమలులోకి వచ్చింది వీరి కోసం ప్రత్యేకమైన ఒక చట్టం ఉన్నది విభిన్న ప్రతిభావంతులను ఎవరైనా ఇబ్బందులు కలిగించిన చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకోవడానికి ఒక ప్రత్యేకమైన చట్టం ఉన్నది విభిన్న ప్రతిభావంతుల్ని ప్రతి ఒక్కరు గుర్తించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని అన్నారు చేసిన ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తల్లి తండ్రి లు పిల్లలను క్రమం తప్పకుండా భవిత పాఠశాలల కు పంపించాలని తెలియజేశారు ఈ సందరరేగా విభిన్న ప్రతిభావంతుల్లో ఈరోజు బాగా చదువుకుని ప్రభుత్వం లో ఒక ఉన్నత స్థానంలో ఉన్న వారిని ఈ కార్యక్రమానికి పిలిచి వారి అనుభవాలను పిల్లలకు తెలియజేస్తూ చక్కని సూచనలు ఇచ్చారు అలాగే ప్రభుత్వరంగం లో పని చేస్తున్నావారికి థామస్ అల్వా ఏడిషన్ లైఫ్ టైం ఎఛీవమెంట్ అవార్డు మరియు సేవరత్న అవార్డు లు అందించారు అలాగే భవిత స్కూల్లో పనిచేస్తున్న టీచర్స్ కి, ఆయాలకు సాలు వాళ్లతో సన్మానించి సారీస్, మరియు షీల్డ్ లు ఇచ్చి సన్మానించారురు సామాజిక కార్యకర్త స్వఛరేద సేవకురాలు గిర్రెడ్డి మెమొంటోస్ బహుకరించినారు శ్రీ రామచంద్ర హాస్పిటల్ అధినేత డాక్టర్ పి సుబ్రహ్మణ్యం పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎటువంటి వైద్య సహాయ సహకారాలు కావాలన్నా నేను ఉచితంగా చేస్తానని హామీ ఇచ్చినారు భవిత పిల్లలు ఏ విధంగా ఉండాలో సూచనలు సలహాలు అందించినారు అనంతరం భవిత పిల్లలకు తల్లిదండ్రులకు భోజనాలు ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమంలో తోలేటి సూర్యనారాయణ జగ్గంపేట గండేపల్లి కిర్లంపూడి గోకవరం ఐ ఈ ఆర్ పి సరిపిల్ల సారిపల్లి లోవ సూర్య కళ వరలక్ష్మి ఎస్తేరు రాణి చినబాబు శ్రీనివాసు మేరీ ఐ ఈ డి ఎస్ ఎస్ ఉషా లలిత భవాని జనసైనికులు కురుమల్ల నాగేశ్వరరావు మనికంత మహేష్ కాంద్రేగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు







# ఘనంగా క్రిస్మస్ సంబరాలు

**దోర్నాల డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్ ఘనముగా, దేవునికి మహిమకరముగా జరిగింది. ముఖ్య వర్తమానికులుగా మార్కాపురం నుంచి విచ్చేసిన అపోస్తులు మంచా ఏలియా క్రిస్మస్ సందేశం అందించడం జరిగింది. దేవునితో ఉన్న మంచి సంబంధాన్ని మానవుడు తన అవిధేయత ద్వారా కోల్పోయి ఉండగా , దేవునికి నరులకును మధ్యవర్తిగా యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి రక్షణ అందించి నిత్యజీవానికి సత్యమార్గమును ఏర్పాటు చేశారని మంచా ఏలీయా ప్రబోధించారు. విశిష్ట అతిథిగా హైదరాబాద్ మహానగరం నుంచి విచ్చేసిన రెవరెండ్ జినుకూటి జాన్ బాబు మాట్లాడుతూ చీకటి అనగా పాపములో ఉన్న ప్రజలను వెలుగు సంబంధులుగా మార్చుట కొరకై యేసుక్రీస్తు ఈ లోకానికి వెలుగుగా వచ్చాడని, ప్రజలందరూ వెలుగు మార్గమైన ఏసుక్రీస్తు అడుగుజాడల్లో నడవాలని ఒకరి యెడల మరి ఒకరు ప్రేమ కలిగి ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలియజేసి క్రిస్మస్ కేక్ కట్ చేయడం జరిగింది. ఈ గ్రాండ్ క్రిస్మస్ లో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ బిషప్ రెవరెండ్ డాక్టర్ గుర్రం శేఖర్ మాట్లాడుతూ మంచితనం ,నీతి ,సత్యమును కలిగి జీవించాలని తెలియజేయడం జరిగింది. దోర్నాల మండల సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుగుచున్న గ్రాండ్ క్రిస్మస్ లో పాల్గొనడం నాకు ఎంతగానో సంతోషమని, అందరూ యేసుక్రీస్తు వలే ప్రేమ కలిగి ఇతరులను వారి అవసరతల్లో పట్టించుకోవాలని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ లో ఉన్న సేవకులను ప్రేమించి అతిథులుగా విచ్చేసిన సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సింగా రాజేష్ మరియు దోర్నాల టౌన్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ చాట్ల గంగయ్య క్రిస్మస్ శుభాకాంక్షలు అందించి ఇద్దరు సహోదరులు రాజేష్, గంగయ్య యూనియన్ లోని సేవకులను ప్రేమించి నూతన వస్త్రములను బహుకరించడం జరిగింది. ఈ గ్రాండ్ క్రిస్మస్ లో పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు పూర? కంటి జేమ్స్ , గౌరవ అధ్యక్షులు రెవరెండ్ వై.ఇశ్రాయేల్, వైస్ ప్రెసిడెంట్ బుట్టి పాల్ స్పర్జన్,సెక్రెటరీ సింగా ఏసన్న ,జాయింట్ సెక్రెటరీ ఎలకపాటి రంజిత్ రాజ్ ,ట్రెజరర్ ఎలకపాటి ప్రేమన్న, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సింగా యేసుదానం, మేడిపల్లి అశోక్ కుమార్, దుండి దేవిడ్ రాజ్, సింగా నాగరాజు,రెవరెండ్ రూబెన్ మరియు పాస్టర్ బి.యన్ అగస్టిన్ యూనియన్ సేవకులు అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొనడం జరిగింది.



# భారత్ ను విశ్వగురువుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యసాధనలో ఆర్ఎస్ఎస్ విజయం సాధించింది. : ప్రత్తిపాటి




సోషల్ మీడియా ప్రభావంతో ప్రపంచం గర్వించే భారతీయ కుటుంబవ్యవస్థ విఛిన్నమవుతోంది.

నేటి యువత స్వార్థం.. సంకుచితత్వాన్ని వీడి దేశమే ఇల్లుగా, భారతీయులే కుటుంబసభ్యులుగా సనాతన ధర్మపరిరక్షణకు పాటుపడాలి.

చిలకలూరిపేట హిందూ సమ్మేళనంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్ ):** దేశ సమగ్రత..సార్వభౌమత్వ పరిరక్షణ, హిందూ సమాజ రక్షణ కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) చేస్తున్న క ృషి నిరుపమానమని, భారత్ ను విశ్వగురువుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యసాధనలో ఆర్.ఎస్.ఎస్ చాలావరకు విజయం సాధించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం చిలకలూరిపేటలోని ఆర్.వీ.ఎస్.సీ.వీ.ఎస్ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీశ్రీ నిత్య విద్యానంద భారతిస్వామి, పూజ్యస్వామి శ్రీ యజ్ఞానంద, ప్రధాన వక్త శ్రీ భాగయ్య ని ఘనంగా సత్కరించిన అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడారు.

**ఆర్.ఎస్.ఎస్ అప్రతిహతంగా ముందుకు సాగడం సామాన్యం కాదు**

హిందూ సమాజాన్ని చైతన్యపరిచి, హిందూధర్మం.. సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు అందించి, భారతావని కీర్తిప్రతిష‘లను విశ్వవ్యాప్తం చేయడానికి కంకణ బద్ధులైన ప్రతి ఒక్కరూ ఎప్పటికీ గౌరవనీయులు.. పూజ్యనీయులేననే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. ఆర్.ఎస్.ఎస్ 100 సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో ఒడిదొడుకులు, ఆటుపోట్లను ఎదుర్కొని, ప్రజాసేవతో పాటు.. ప్రజా చైతన్య వ్యాప్తిలో అప్రతిహతంగా ముందుకుసాగడం సామాన్య విషయం కాదన్నారు. మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరూ సమాజ హితం, పరుల సంతోషం కోసం పాటు పడాలనే ధర్మాన్ని ఆర్.ఎస్.ఎస్ బోధిస్తోందన్నారు. సంఘ్ సభ్యులు దేశ సైనికులకు ఏమాత్రం తీసిపోరన్నారు. సమాజం కోసం ఆరాటపడి, ఆలోచించే వారిలో స్వార్థం తగ్గిపోయి.. దేశక్షేమం..హితం పెరుగుతాయన్నా రు. కుటుంబవ్యవస్థకు పేరు ప్రఖ్యాతులు పొందిన భారతదేశం నేడు.. సాంకేతికత, మితిమీరిన స్వేఛ్ఛ, ప్రతికూల ఆలోచనల వల్ల విఛిన్నమవుతోందని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాను పరిధి దాటి జీవితాల్లోకి ఆహ్వానించడమే అన్ని అనర్థాలకు కారణమనే సత్యాన్ని నేటి యువత గ్రహించాలనీ ప్రత్తిపాటి హితవు పలికారు. సమాజానికి ఉపయోగపడాలనే ఆలోచన ఉంటేనే వ్యక్తులు, వ్యవస్థలు చిరకాలం మనుగడ సాగిస్తాయన్నారు. హిందూ సమాజ బలోపేతం.. సనాతన ధర్మ పరిరక్షణకు క ృషి చేయడం అంటే మన కుటుంబం.. మన గ్రామం.. మన రాష్ట్రం.. మన దేశమనే భావనను ఆత్మశుద్ధితో ఆచరించడమే అని ప్రత్తిపాటి సూచించారు.

# నియోజకవర్గంలోని 38 హైస్కూళ్ల క్రీడా మైదానాల అభివృద్ధికి ఒక్కో స్కూల్ కు రూ. 5 లక్షల చొప్పున నిధులు




శివపురం బాలికల కళాశాల రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

డివిజన్ స్థాయి ఉపాధ్యాయ క్రీడలను ప్రారంభించిన గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు



**నర్సీపట్నం డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** చదువుతో పాటు క్రీడలు, శారీరక ద ృఢత్వం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎంతో అవసరమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి, గౌరవ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు పేర్కొన్నారు. శనివారం నర్సీపట్నం డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలను శివపురం బాలికల రెసిడెన్షియల్ కళాశాల ప్రాంగణంలో గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ?ఈ సందరరేగా జరిగిన సభలో గౌరవ స్పీకర్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమం కోసం రెండు కీలక వరాలను ప్రకటించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా ప్రమాణాలను పెంచేందుకు, తన మిత్రుల సహకారంతో సి.ఎస్.ఆర్ (%జూ=%) నిధుల కింద నియోజకవర్గంలోని 38 హైస్కూళ్లకు ఒక్కో పాఠశాలకు రూ. 5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిధులతో ఆయా పాఠశాలల్లో క్రీడా మైదానాలను అభివ ృద్ధి చేసి, పిల్లలకు అవసరమైన వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడా సదుపాయాలను కల్పించాలని సూచించారు. వచ్చే రెండు మూడు నెలల్లో ఈ నిధులు అందుతాయని హామీ ఇచ్చారు. ?అలాగే, క్రీడలు జరుగుతున్న శివపురం బాలికల కళాశాల మైదానానికి వెళ్లేందుకు సరైన రహదారి లేక ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని గమనించిన గౌరవ స్పీకర్ గారు, తక్షణమే తారు రోడ్డు నుండి కాలేజీ లోపల కెనాల్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వర్షాకాలంలో బురద సమస్య లేకుండా, విద్యార్థులకు మరియు సిబ్బందికి ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ?గౌరవ స్పీకర్ గారు తన ప్రసంగంలో మాట్లాడుతూ, 1983లో తాను తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు నర్సీపట్నంలో డిగ్రీ కాలేజీ కూడా లేదని, ఎన్టీఆర్ గారి సహకారంతో డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఐటీఐ మరియు నర్సింగ్ కాలేజీలను తీసుకువచ్చి నర్సీపట్నాన్ని విద్యా కేంద్రంగా మార్చానని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు నేడు సింగపూర్, లండన్, అమెరికా వంటి దేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని, అది తనకు ఎంతో సంత ృప్తిని ఇస్తుందని తెలిపారు. చదువు మనిషిని ఎక్కడికైనా తీసుకువెళుతుందని, ఆస్తులు పోయినా చదువు మనతోనే ఉంటుందని హితవు పలికారు. ?పాఠశాలల్లో ప్రతిరోజూ ఉదయం అరగంట పాటు విద్యార్థులకు యోగా నేర్పించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, మాజీ కౌన్సిలర్ పైల గోవిందు, 12 మండలాలకు చెందిన ఎంఈఓ లు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 14-12-2025

# రేపటి గ్రామపంచాయతీ ల పోలింగ్ కు అంతా సిద్ధం..

వంద శాతం పోలింగ్ జరగాలి..

జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ..

లింగం పేట, ఎల్లారెడ్డి, నిజాం సాగర్ మండలాల

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల సందర్శన ..







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా రెండవ విడత ఎన్నికలు ఆదివారం డిసెంబర్ 14 వ తేదీన మాక్ పోల్ అనంతరం ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డివిజన్ లో
వార్డ్స్ మొత్తం 1654
గాందారి లో
వార్డ్స్ 366
లింగం పేట్ 342
మహ్మద్ నగర్ 112
నాగిరెడ్డి పెట్ 232
నిజాం సాగర్ 122
పిట్లం 234
ఎల్లారెడ్డి 246
నామినేషన్ దాఖలు చేయని వార్డులు. 5
ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డులు. 776
పోలింగ్ జరిగే వార్డుల బ్యాలెన్స్ 873
పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య. 2655
గ్రామ పంచాయతీలు మొత్తం. 197
గాంధారి. 45
లింగం పేట. 41
మహ్మద్ నగర్ 13
నాగిరెడ్డి పేట. 27
నిజాం సాగర్. 14
పిట్లం. 26
ఎల్లారెడ్డి. 31
ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లు 44
పోలింగ్ జరిగే జీపి 153
పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య. 506
మొత్తం ఓటర్ల సంఖ్య. 189177
పురుషులు 90739
స్త్రీలు. 98435
ఇతరులు. 3
గాంధారి ఓటర్ల
సంఖ్య. 40447
లింగం పేట. 38148
మహ్మద్ నగర్. 14021
నాగిరెడ్డి పేట. 25863
నిజాం సాగర్. 14279
పిట్లం. 35526
ఎల్లారెడ్డి. 20893
మొత్తం 189177

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా లింగం పేట మండలం, ఎల్లారెడ్డి మండలం, నిజాం సాగర్ మండలాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని దగ్గరుండి పరిశీలించారు . పంపిణీ కార్యక్రమం ముగిసిన వెంటనే తమకు కేటాయించిన కేంద్రాలకు సకాలం లో చేరుకొని ఎన్నికల సామాగ్రి నీ ఒకసారి చెక్ చేసుకొని సిద్దంగా ఉండాలని,ఉదయం 7 గంటల కు పోలింగ్ ప్రారంభించి మధ్యాహ్నం 1.00 గంటకు ముగించాలన్నారు. పోలింగ్ వంద శాతం జరగాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కొరకు అన్ని సిద్దంగా ఉన్నాయని తెలిపారు. శీతాకాలం దృష్ట్యా ఎన్నికల సిబ్బందికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరిగిందని తెలిపారు. అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, బస్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీవో పార్థ నరసింహా రెడ్డి ఎన్నికల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఓటు ద్వారా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి....

మాజీ ఎమ్మెల్యే గొంగిడి....





**గుండాల డిసెంబర్ 13 (అఖండభూమి న్యూస్):** గత శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను రెండు సంవత్సరాల నుండి అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను నిరంతరం మోసం చేస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వెల్మజాల గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని కురిమిళ్ళ కవిత శ్రీనివాస్ ను, వార్డు సభ్యులను భారీ మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ఆమె పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిసి అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని రాష్ట్ర ప్రభుత్వానికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ద్వారా ప్రజా, సంక్షేమ, అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు రామకృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

# పూర్తయిన ఉపసర్పంచ్ ల ఎన్నిక....



**ఆలేరు డిసెంబర్ 13.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్ ల ఎన్నిక పూర్తయింది. బైరాం నగర్ ఉప సర్పంచ్ గా గవ్వల ప్రభాకర్ ఎన్నిక కాగా, గొలనుకొండ ఉపసర్పంచ్ గా బాకీ యాదయ్య ఎన్నికయ్యారు. గుండ్లగూడెం ఉపసర్పంచ్ గా సాయి నాయక్, కులను పాక ఉపసర్పంచ్గా గొట్టం విజయేందర్ రెడ్డి, కొల్లూరు ఉపసర్పంచ్ గాజుల దశరథ యాదవ్, మందనపల్లి ఉప సర్పంచ్ గా పద్మ శశిరేఖ, మంతపురి ఉపసర్పంచుగా దంతూరి స్వామి, పటేల్ గూడెం ఉపసర్పంచ్ గా బొమ్మకంటి బయన్న, రాఘవపురం ఉప సర్పంచ్ గా మద్దెల సురేష్, సాయి గూడెం ఉపసర్పంచ్ గా భయ్యా జ్ఞానేందర్, సారాజిపేట ఉప సర్పంచ్ గా దూడల శ్రీధర్ లు ఎన్నిక కాగా శ్రీనివాసపురం ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా పడిందని ఎన్నికల అధికారులు ప్రకటించారు....

# మాజీ ఎంపీపీ పస్క నరసయ్య కారు దగ్ధం చేసిన దుండగులు

-కారు దగ్ధం వెనుక రాజకీయ కుట్ర ఉందా..?

-కారును తగలబెట్టవలసిన అవసరం ఎవరికి ఉంటుంది..?

-పస్క నరసయ్య కారుపై ఎందుకు కక్ష కట్టారు..?

-ఎన్నికలవేళ కారును దగ్ధం చేయడం పై గ్రామంలో చర్చ..?

-సంఘటన స్థలాన్ని సందర్శించిన సిఐ సత్యనారాయణ గౌడ్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం ఆలూరు మండలం మచ్చర్ల గ్రామంలో ఆర్మూర్ తాజా మాజీ ఎంపీపీ పస్క నరసయ్య కారును శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని దుండగులు దగ్ధం చేశారు. ఆర్మూర్ మాజీ ఎంపీపీ పస్క నరసయ్య స్వగ్రామం మచ్చర్లలో ఇంటి బయట కారు పెట్టి నిద్రపోయారు. అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు కారుపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. కారుకు మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల వారు గమనించి మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. వెంటనే నరసయ్యకు సమాచారం ఇచ్చారు. నరసయ్య కారు వద్దకు వచ్చి మంటలు ఆర్పిన అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కు చెందిన నరసయ్య కారు దగ్ధం కావడం గ్రామంలో సంచలనం సృష్టించింది. సమాచారం అందుకున్న సిఐ సత్యనారాయణ గౌడ్ గ్రామానికి వెళ్లి దగ్ధమైన కారును పరిశీలించి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. కారు దగ్ధం కావడానికి కారణమైన అనుమానితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కారు దగ్ధం కావడానికి కారణం ఎవరై ఉంటారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జానీ మియా తాతాను సన్మానించిన మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్





**భువనగిరి డిసెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన బాల గేయాల పుస్తక రచయిత ఎస్.కె జానీ మీ అను శనివారం నాడు జిల్లా కేంద్రంలో జరిగిన మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఎస్సార్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరికీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి సజావుద్దీన్ మాట్లాడుతూ మైనార్టీ జర్నలిస్టు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత ఐదు నెలల నుండి సామాజిక కార్యక్రమాలతోపాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. ఎం జె ఎఫ్ సామాజిక దృక్పథంతో కుల మతాలకు అతీతంగా సమాజ శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించి, ప్రజల మన్ననలను పొందిందని గుర్తు చేశారు. ఎం జె ఎఫ్ ఒక శక్తిగా ఏర్పడి, భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే విధంగా సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఎం జె ఎఫ్ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలలో మాదకద్రవ్యాలను అరికట్టేందుకు, సిపిఆర్ అవగాహన సదస్సులు నిర్వహించి, విద్యార్థులలో చైతన్యం తీసుకో వచ్చేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, ముందుకు సాగుతున్నామని వివరించారు. అనంతరం ఎం జె ఎఫ్ సభ్యులు షేక్ హనీఫ్ పితృమూర్తి షేక్ జానీ మియా ను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జానీ మియా రచించిన బాల గేయాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ షేక్ హమిద్ పాషా, గౌరవ సలహాదారులు ఇబ్రహీం బియభాని, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, కోశాధికారి బైరపాక సిరిల్, కార్యదర్శులు కల్పి హుస్సేన్ షేక్ బుర్హాన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ రషీద్, సభ్యులు మహమ్మద్ మిస్బహ, తదితరులు పాల్గొన్నారు....

# ఎండుమిరపకాయలతో మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు....



**ఆలేరు డిసెంబర్ 13.(అఖండభూమి న్యూస్):** ప్రతిరోజు మనం వంటకాలలో ఉపయోగించే ముఖ్యమైన ఆహార పదార్థాలలో ఎండుమిరపకాయల పొడి ఒకటి. రెండు మిరపకాయల వలన మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు ప్రకటిస్తున్నారు. రెండు మిరపకాయలు అనేక రకాల వ్యాధులను నివారించడంలో మనకు ఎంతగానో సహాయపడుతుంది. ఎండు మిరపకాయలను వినియోగించడం వలన మన పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కరిగించడానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. మితంగా తీసుకోవడం వలన గుండె సంబంధిత సమస్యలను తగ్గించి, మన జీవిత కాలాన్ని పెంచుతుందని చెప్పారు. కండరాల నొప్పులను నివారించి, దగ్గు, జలుబు వంటి ఎన్నో సమస్యలను నివారించి, మనకు అన్ని రకాలుగా ఆరోగ్య సమస్యలను నివారిస్తుందని అన్నారు....

# డయాబెటిక్ రోగులకు గొప్ప శుభవార్త... భారత్‌లోకి వచ్చేసిన బరువు తగ్గించే ఒజెంపిక్ ఇంజెక్షన్.. నెల రోజుల డోసు ప్రారంభ ధర ఎంతంటే..!

ప్రపంచవ్యాప్తంగా పాప్యులర్ అయిన ఒజెంపిక్ ఇంజెక్షన్ భారత్‌లో విడుదల

టైప్ 2 డయాబెటిస్ నియంత్రణకు అధికారికంగా అనుమతి

బరువు తగ్గడానికి కూడా ఈ ఔషధాన్ని విస్తృతంగా వినియోగిస్తున్న వైనం

నెల రోజుల డోసు ప్రారంభ ధర రూ. 8,800గా నిర్ణయం

గుండె, కిడ్నీ సమస్యల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందన్న సంస్థ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా బరువు తగ్గించే ఔషధంగా సంచలనం సృష్టించిన 'ఒజెంపిక్' (%ాఓవఎజూఅఎ%) ఇంజెక్షన్ ఇప్పుడు భారత్‌లోనూ అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ ఫార్మా సంస్థ నోవో నార్డిస్క్ ఈరోజు ఈ ఔషధాన్ని దేశీయ మార్కెట్‌లో విడుదల చేసింది. టైప్ 2 మధుమేహం నియంత్రణ కోసం అధికారికంగా అనుమతి పొందిన ఈ డ్రగ్‌కు, బరువు తగ్గించే గుణం ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్ నెలకొంది. దీని నెల రోజుల డోసు ప్రారంభ ధర రూ. 8,800గా ఉంది. ఒజెంపిక్ (సెమాగ్లుటైడ్) అనేది వారానికి ఒకసారి తీసుకునే ఇంజెక్షన్. ఇది 0.25%ఎ్ర, 0.5ఎ్ర, 1ఎ్ర% డోసుల్లో లభిస్తుంది. నొప్పి లేకుండా సులభంగా ఇంజెక్ట్ చేసుకునేందుకు వీలుగా 'నోవోఫైన్ నీడిల్స్' అనే ప్రీ-ఫిల్డ్ పెన్ రూపంలో దీన్ని అందిస్తున్నారు. ప్రారంభ డోస్ అయిన 0.25%ఎ్ర% పెన్ ధర రూ. 8,800 కాగా, 0.5%ఎ్ర% ధర రూ. 10,170, 1%ఎ్ర% ధర రూ. 11,175గా కంపెనీ నిర్ణయించింది. ప్రతి పెన్‌లో నాలుగు వారాలకు సరిపడా డోసులు ఉంటాయి. ఈ సందర్భంగా నోవో నార్డిస్క్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విక్రాంత్ శ్రోత్రియా మాట్లాడుతూ... "ఒజెంపిక్‌ను భారత్‌కు తీసుకురావడం ఒక ముఖ్యమైన మైలురాయి. ప్రపంచవ్యాప్తంగా నిరూపితమైన క్లినికల్ ఫలితాలతో వస్తున్న ఈ ఔషధం భారతీయ వైద్యులకు ఒక సమర్థవంతమైన చికిత్సా మార్గాన్ని అందిస్తుంది. సులభంగా వాడే పెన్ ద్వారా మెరుగైన గ్లూకోజ్ నియంత్రణ, బరువు నియంత్రణ, గుండె, కిడ్నీలకు దీర్ఘకాలిక రక్షణ అందించడమే మా లక్ష్యం" అని వివరించారు

# తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల పెంపు పై తేల్చేసిన కేంద్రం.....2029 ఎలక్షన్ కి లేనట్టే..!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర విభజన చట్టం(2014)లోని సెక్షన్ 26(1) ప్రకారం తెలంగాణలో విభజన నాటికి ఉన్న 119 అసెంబ్లీ సీట్లను 153కి.. ఏపీలో 175 అసెంబ్లీ సీట్లను గరిష్ఠంగా 225కి పెంచుకునే వెసులుబాటు జనగణన తర్వాత ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలు పెంచుకోవచ్చని కోర్టుకు నివేదిత కేంద్రం ఈ ఏడాది జూన్ 4న 2027 జనగణనకు షెడ్యూల్ ప్రకటన జనగణన తర్వాత ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలు పెంచుకోవచ్చని కోర్టుకు నివేదించింది. కేంద్రం ఈ ఏడాది జూన్ 4న 2027 జనగణనకు షెడ్యూల్ ప్రకటించింది. ఈ ప్రక్రియకు రూ.11,718 కోట్లు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ తాజాగా నిర్ణయం తీసుకుంది. జనగణన ప్రారంభ మై తుది నోటిఫికేషన్ ఇవ్వడానికి కనీసం ఏడాదిన్నర నుంచి రెండేళ్లు పడుతుంది. దీంతో, 2028 మధ్యలోనే జనాభా లెక్కలపై తుది నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. ఆ నోటిఫికేషన్ ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలంటే ఇంకో ఏడాది నుంచి ఏడాదిన్నర పడుతుంది. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ చేపట్టేందుకు ముందుగా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్‌ను నియమించాల్సి ఉంటుంది. ఈ కమిషన్ రాష్ట్రమంతా తిరిగి ప్రజాభిప్రాయాలను సేకరించి తుది నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ లెక్కన 2029 ఏప్రిల్, మే నెలల్లో జరిగే ఎన్నికలకు కొత్త నియోజకవర్గాలు సాధ్యం కావు. ఆ తర్వాత పునర్విభజన చేపడితే.. 2034 ఎన్నికలకు కొత్త నియోజవకర్గాలు అందుబాటులోకి రానున్నాయి.

# యండ్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా ఉయ్యాల ఆదినారాయణ గౌడ్



**సూర్యాపేట, డిసెంబర్ 13,(అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట మండలం యండ్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా నాల్గవ వార్డు మెంబర్ ఉయ్యాల ఆదినారాయణ గౌడ్ ఎన్నికయ్యారు శుక్రవారం జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికల్లో వార్డ్ సభ్యులంతా కలిసి ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరణ పత్రం అందజేశారు.ఉప సర్పంచ్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ తాటిపాముల సుధీర్ మరియు వార్డ్ సభ్యులు పాల్గొనారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ఆదినారాయణ గౌడ్ మాట్లాడుతూ పాలక వర్గంతో కలిసి యండ్లపల్లి గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. తనను గెలిపించిన నాల్గవ వార్డు ఓటర్ల కు, మరియు తన విజయానికి కృషి చేసిన నాయకులకు ,గ్రామ ప్రజలకు కృత్తతలు తెలియజేశారు.

# 23, 27 తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్..?




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలో ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ ను ఈ నెల 23,27 తేదీల్లో విడుదలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్? ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలు మెదటిది 11, రెండో విడత 14, మూడో విడత 17 నా పూర్తి అయిపోతున్న సందర్భంగా సర్కార్ వాడి వేడిగా నిర్వహణకు భారీగా సన్నాహాలు మొదలు పెట్టింది.... 2026 జనవరి 26 రోజున గ్రామా, మండల కేంద్రాల్లో నూతనంగా గెలుపొందిన వారు జాతీయ జెండా కార్యక్రమంలో పాల్గొనాలనే ఉద్దేశంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహణకు స్పీడ్ పెంచినట్లు సమాచారం.

# సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తాం...

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



KBS
KAMAREDDY BLOOD CENTRE
(A UNIT OF JEEVANAJYOTHI SEVA SANGAM) (Regd.No. 2030/2005)
5-3-99/2, 2nd Floor, NH-7 Road, Opp. R&B Guest House, Beside Kaveri Hotel, Kama
Lic No. 126/KMR/TS/2021/BC/G
REQUEST FOR BLOOD / BLOOD COMPONE
Patient's Name: S. Rukmini
Age: 83Y Sex: F
Patients Address: Kamareddy
Hospital / Nursing Home: Devi Hospital
Ref.by Dr.: Devi Hospital
I.P. No. Room No.
Indication for Transfusion:
Diagnosis:
HB%: 8.4 PCV
Platelets: 1.66
THERAPEUTIC
SURGERY
Previous Transfusion: Yes No
Any Transfusion Reaction: Yes No
REQUEST PARTICULARS

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో వృద్ధురాలు శాస్త్రుల రుక్మిణి (83) ఓ పాజిటివ్ రక్తం అవసరం వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ ను సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని కెబిఎస్ రక్తనిది కేంద్రం సహకారంతో సకాలంలో అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదానానికి ముందుకు రావాలని చాలామంది రక్తదానం చేయాలంటే భయపడుతున్నారని రక్తదానం చేయడం వల్ల ఎలాంటి బలహీనతలు శరీరంలో ఏర్పడవు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు పురస్కారాలను అందజేస్తామని తెలిపారు.



# నీతి, నిజాయితీకి మారుపేరైన కురుమలకు సర్పంచులుగా అవకాశం ఇవ్వాలి

కురుమ యువజన చైతన్య సమితి....



ఆలేరు డిసెంబర్ 13. (అఖండభూమి న్యూస్): నమ్మకానికి, నీతి, నిజాయితీకి మారుపేరైన కురుమలకు ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో అవకాశం కల్పించాలని కురుమ యువజన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ, గౌరవ అధ్యక్షులు గొరిగి నరసింహ కురుమలు ప్రజలను కోరారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, జనగామ జిల్లా వ్యాప్తంగా వారు కురుమ సామాజిక వర్గానికి చెందిన వారు వివిధ రాజకీయ పార్టీల మద్దతుతో పోటీ చేస్తున్న స్థానాలలో వారు నాయకులతో కలిసి, ప్రజలను కలిసి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. భువనగిరి మండలంలోని తాజ్పూర్ లో పోటీ చేస్తున్న ర్యాకల సంతోష శ్రీనివాస్ కురుమకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలంలోని మాణిక్య పురం సర్పంచ్ సర్పంచుగా విజయం సాధించిన చౌదరిపల్లి విజయ్ భాస్కర్ కురుమను శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం జనగామ జిల్లా లద్దనూరు గ్రామంలో కురుమ సామాజిక వర్గ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో కాళీ పద్మ వెంకన్న కురుమ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేజాడి బీరప్ప కురుమ, రావుల ఐలయ్య కురుమ, కేమెడీ ఉపేందర్ కుర్మ, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జి కాల్నే మల్లేష్ కురుమ, తదితరులు పాల్గొన్నారు....

# గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తాం

నూతనంగా ఎన్నికైన సర్పంచును సన్మానించిన ప్రత్యర్థి....



**ఆలేరు డిసెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేసుకొని, ఎన్నికల అనంతరం గ్రామ అభివృద్ధి కోసం పరస్పరం సహకారం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందిన భీమగోని హేమలత సంతోష్ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ నూతన సర్పంచిగా విజయం సాధించిన బెదరబోయిన యాకమ్మ వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ గెలుపు, ఓటమిలు సహజమని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గానికి తమ వంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భీమగోని హేమలత సంతోష్ ల గొప్పతనాన్ని కొనియాడారు. వారి మంచి మనసును స్వాగతించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని రాజకీయాలు శాశ్వతం కాదని, గ్రామ అభివృద్ధి ముఖ్యమని అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఆదర్శంగా తీసుకొని, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు....

# రీ కౌంటింగ్ కోసం ఎన్నికల కమిషన్ను కలిసిన అభ్యర్థి...



**ఆత్మకూర్ యం డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని ముండాయిగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి వట్టపు శ్రీనివాస్ శనివారం నాడు హైదరాబాదులోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 11న జరిగిన ఎన్నికలలో మూడు ఓట్ల తేడాతో ప్రత్యర్థి గెలిచారని ఎన్నికల అధికారులు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. తాము రికౌంటింగ్ కోసం ఎన్నికల అధికారులను కోరినప్పటికీ పెడచెవిన పెట్టి, ఏకపక్షంగా ఫలితాలను ప్రకటించారని ఆరోపించారు. అతి తక్కువ ఓట్లు ఉన్న తమ గ్రామంలో ఎన్నికల అధికారులు ఉద్దేశపూర్వకంగా ఎన్నికల ఫలితాలను ఆలస్యం చేశారని అనుమానం వ్యక్తం చేశారు. విద్యుత్ అంతరాయం అనంతరం ఎన్నికల ఫలితాలను ప్రకటించడంలో మతలాబు ఏమిటో చెప్పాలని కోరారు. తాము రికౌంటింగ్ కోరగా ఎంపీడీవో ను కలవాలని ఎన్నికల అధికారులు సూచించారని తెలిపారు. తాము ఎంపీడీవోలు కలిసి విషయం తెలుపగా న్యాయపరంగా వెళ్లాలని సూచించినట్లు గుర్తు చేశారు. ఎన్నికల అధికారులు, ఎంపీడీవో సూచనల మేరకు ఎన్నికల కమిషన్ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు....

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించి, ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలి

ఓటర్లను కోరిన ప్రభుత్వ విప్ బీర్ల ....





**మోట కొండూరు డిసెంబర్ 13.(అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ప్రజలను కోరారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామాల సర్పంచులను గెలిపించుకోవాలని అన్నారు. మూటకొండూరు మండలంలోని ఆరెగూడెం, దిలావర్ పూర్, మాటూరు, అమ్మనబోలు, తేర్యాల, చామపూర్, చందేపల్లి, చాడ, ముత్తిరెడ్డి గూడెం, కొండాపూర్ నాంచారి పేట గ్రామాలలో ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యుల పోటీదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# కాంగ్రెస్ నాయకురాలు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఐలయ్య





**యాదగిరిగుట్ట డిసెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన మహిళా కాంగ్రెస్ నాయకురాలు కస్తూరి జన్మదిన వేడుకలలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కస్తూరి చే కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# భాగ్యనగర్ ను తలపించిన భానుపురి



**సూర్యాపేట, డిసెంబర్ 13,(అఖండ బూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ వద్ద శనివారం రాత్రి ట్రాఫిక్ భాగ్యనగర్‌ను తలపించింది. ఆదివారం కొన్ని చోట్ల సర్పంచ్ ఎన్నికలు కావడం, రెండు రోజులు వరుస సెలవులు కావడంతో ఉద్యోగస్తులు, ప్రజలు సొంత గ్రామాలకు వెళ్లడంతో ఒక్క సారిగా ట్రాఫిక్ పెరిగింది. కొత్త బస్టాండ్ చౌరస్తా క్రాస్ చేయడానికి కనీసం 20 నిముషాలు పాటు వేచి చూడాల్సి రావడంతో ప్రయాణికులు భాగ్యనగరమా.. భానుపురా. అని అశ్చర్యపోయారు.

# రుచి పెయిండ్షైన తొలినాళ్లలోజి

అంటే, దాదాపు ముప్పై ఏండ్ల కింది ముచ్చట అన్నమాట. మా ఆవిడకు వంటలు వచ్చేవి కావు. వాళ్ళ ఇంట్లో గారాబంగా పెరిగిన అమ్మాయి. నలభీమపాకం దేవుడెరుగు! పాలకూర పప్పు వండితే ఇండియా,పాకిస్థాన్ లా వాటి మనసులు రెండు ఎంతకీ కలిసేవి కావు. దేని దారి దానిదే. రెంటినీ ఒకటిగా కలుపుకోవడం నా వంతయ్యేది. అదో ప్రహసనం. ం లేదు మరి! ఏదో అలా కొన్ని రోజులు నెట్టుకు వచ్చాను. ఒకటి మాత్రం గమనించాను మా ఆవిడలో పట్టుదలకు విక్రమార్కుడి చెల్లెలే. మెల్లిమెల్లిగా పాక శాస్త్ర విద్యలో గట్టి మార్కులే సాధించింది. ఇప్పుడు చిన్నపాటి ఘనాపాటి వంటల్లో. ఆమె పూర్తి శాకాహారి అయిననూ మాంసం కూడా నలుగురు మెచ్చేలా వండుతుంది. మరి ఈ రుచి ఎలా తెలిసిందో! దీనిపై పరిశోధన తప్పక జరగాలి. మటన్,చికెన్ వండితే ఎక్కువ శాతం మా పిల్లలే టెస్ట్ ఎలా ఉందో చెబుతుంటారు వాళ్ళ అమ్మకి. ఇప్పుడు వాళ్ళు కూడా బాల నలభీములే వంటల్లో. చదువులో డాక్టర్ నే కానీ వంటల్లో ఎల్కేజీ కూడా పాస్ కాలేదు! అక్కడే అంబాడుతున్న పై తరగతి ఉన్నతికి. ఇప్పుడు పిల్లలిద్దరూ వాళ్ళ ఉద్యోగ బాధ్యతల్లో వేరు వేరు ప్రాంతాల్లో ఉండటం మూలాన కూరల టెస్ట్ చూసే భాగ్యం నాకు కలిగింది. ఓ రోజు నా భార్య ఓ రాసుడు..అది ఎప్పుడూ ఉండేది కానీ,జర కూర టేస్ట్ చూద్దురా అంటూ వంటింటి నుంచి పిలుపు. 23 ఏండ్లుగా ఏ ప్రమోషన్ లేక కొయ్యగుర్రంలా ఉన్న చోటనే ఈదుతున్న నాకు నిజంగానే ప్రమోషన్ వచ్చినంత ఫీలింగ్ కలిగింది. ఆ ...వస్తున్నాను అంటూ వంటింటి వైపు అడుగులు. ఇగో ఈ మటన్ రుచి చూసి చెప్పు ఏం పడుతుందో! అంటూ ఓ ఆర్డర్! ఇంత శోరువా నా అరచేతిలో పోసింది కాలే కాలేది. మాంసం తిననామే నా కొరకు వండినప్పుడు ఇలాంటివి భరించాల్సిందే...తప్పదు. కొద్దిగా ఉప్పు పడుతుందని చెప్పాను. ఏందీ ! కొత్తగా చెబుతున్నావా! నీకు అసలు రుచి చూడ్డమే రాదు! నిన్ను అడుగుడే నా బుద్ధి తక్కువ అందీ! ఇంతకు "బుద్ధి తక్కువ" అన్నమాట నిజంగా ఆమెనే అనుకుందా! నాకేమైనా అప్లై చేసిందా! హే భగవాన్ ఏమిటీ ఈ పరీక్ష!

# ఆయన రాజకీయ యువతకు ఆదర్శనీయుడు

35 ఏండ్లుగా ఏకగ్రీవంగా ఎన్నిక
పోలీస్ స్టేషన్‌లో కేసులు లేకుండా చేసిన నేత



**సూర్యాపేట, డిసెంబర్ 13,(అఖండ బూమి న్యూస్):** స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పంచాయితీ రాజ్ చట్టం రాగానే మొట్టమొదటి సారిగా 1956లో గ్రామ అధ్యక్షులుగా ఎన్నిక కాబడి వరుసగా 35 సంవత్సరాలు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయన మంచి తనానికి, పరిపాలనకు అద్దం పడుతుంది. నేటి యువ సర్పంచ్‌లకు ఎంతో ఆదర్శం ఆయన జీవితం. సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, కొక్కిరేణి గ్రామానికి చెందిన టేకులపల్లి అంబా శంకర్ రావు బొంబాయి ఖల్సా కాలేజ్‌లో డిగ్రీ పూర్తి చేసుకొని బ్యాంకు ఉద్యోగం చేస్తున్న సమయంలో గ్రామ సర్పంచ్‌గా పోటీ చేయాలనే ఆలోచన తట్టడంతో ఉద్యోగానికి రాజీనామా చేసి ఏకగ్రీవ గ్రామ అధ్యక్షులుగా ఎన్నిక కాబడ్డారు. అటు తర్వాత సర్పంచ్‌గా ఒక సారి హుజూర్ నగర్ సమితీ అధ్యక్షులుగా పనిచేస్తూ ఏకదాటిగా 35 సంవత్సరాలు సర్పంచ్‌గా చేస్తూ ఎన లేని సేవలందించారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ 1975లో జయ భారత్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఎల్ 37, 38ద్వారా 2000 ఎకరాలు సుమారు 5 గ్రామాలకు సాగు, త్రాగు నీరు అందించిన మహనీయుడు. అదే గ్రామంలో మొట్టమొదట విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు, ప్రాథమిక విద్య ఉన్నత విద్యగా అప్‌గ్రేడ్ చేసి సుమారు 15 గ్రామాల ప్రజలు చదువుకునే విధంగా కృషి చేసిన వ్యక్తి. వారి పదవి కాలంలో పోలీస్ స్టేషన్‌లో ఒక్క కేసు కూడా కాకుండా గ్రామ పెద్దల సహకారంతోనే తగాదాలను పరిష్కరించి గ్రామాభివృద్ధికి, శాంతి యుత వాతావరణానికి బాట వేశారు. ఆ రోజుల్లోనే ఇందిరమ్మ ఇండ్లను కట్టించి పేదల సొంతింటి కలల సహకారం చేశారు. ఆయన 2000 సంవత్సరంలో వృద్ధాప్యంతో మరణించగా అదే గ్రామంలో అప్పటి పిసిసి అధ్యక్షులు ,ఇప్పటి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేశారు.ఆయనకు ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు కాగా అందరికి విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థానానికి చేర్చాడు. కుమారులలో ఒకరు సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది టేకులపల్లి శ్రీనివాస్ రావు .ఈ తరం యువ సర్పంచ్‌లకు ఎంతో ఆదర్శనీయంగా చెప్పుకోవచ్చు. ఆయన గ్రామ ప్రజల ఆదరాభిమానాలు పొందడమే కాకుండా మృతి చెందే వరకు ఖద్దర్ బట్టలు ధరించి గాంధీయ వాదిగా అంబా శంకర్ రావు కనిపించే వారని పలువురు చెప్పుకుంటున్నారు.

# ఎన్నికల్లో పోలీసుల పాత్ర చాలా కీలకం



ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరపాలి
సిబ్బందికి సూచనలు చేసిన ఎస్పి నరసింహా



**సూర్యాపేట, డిసెంబర్ 13,(అఖండ బూమి న్యూస్):** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికలు నిర్వహణలో పోలీస్ డిపార్ట్మెంట్ పాత్ర చాలా కీలకమైందని ఎస్పీ నర్సింహ అన్నారు. శనివారం పెన్ పహాడు మండల కేంద్రంలోని రైతు వేదికలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ.సిబ్బంది అంత ఒకే జట్టుగా పని చేయాలి ఇతర శాఖలతో, ఎన్నికల నిర్వహణ అధికారులతో సమన్వయంతో ఉండాలి అని సిబ్బందికి సూచించారు. స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాల సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని అని కోరారు, సంఘటనలపై వేగంగా స్పందించాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి అని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం అత్యంత ముఖ్యమని, అందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి అని కోరారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్నారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను, ఓటరు కానీ వారిని పరిసరాల్లోకి రానివ్వోద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తులు వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు. లెక్కింపు ప్రక్రియ సమయంలో అప్రమత్తంగా ఉండి వార్డు ల వారీగా అభ్యర్థులను లెక్కింపు కేంద్రం నుండి కొద్ది దూరం కుర్చోబెట్టాలి, లెక్కింపు జరిగే వార్డుల అభ్యర్థులను సర్పంచ్ అభ్యర్థులను, అనుమతి కలిగిన ఏజెంట్లను మాత్రమే అనుమతించాలి, ఎన్నికల అధికారి సూచనలు పాటించాలి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, రామారావు, స్థానిక ఎస్ఐ, విధులు నిర్వహణకు వచ్చిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిగ్ కార్మికులు భాగస్వాములు, బానిసలా

ఆలేరు డిసెంబర్ 13. (అఖండభూమి న్యూస్): అభివృద్ధి ముసుగులో గిగ్ కార్మికుల పేరుతో కొత్త సేవలు ప్రస్తుతం విస్తరిస్తున్నాయి. మినిమయ దారులు ఉన్నచోటికే వాహనాలు ఆన్లైన్ బుకింగ్ తో అందుబాటులోకి వస్తున్నాయి. వినియోగదారులకు ఇది సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ వాటి డ్రైవర్ల పరిస్థితి ఏమిటి? కస్టమర్లతో వీరు వ్యక్తిగతంగా పని కుదుర్చుకొని పూర్తి చేస్తారు. ఆ పనికి పరిహారం వినియోగదారుల నుండి పొందుతారు. ప్రత్యేకంగా యాజమాన్యం, కార్మికులు అన్న సంబంధం ఈ వ్యవహారంలో ఉండదు. చేసిన కాలానికి కాకుండా, పూర్తిచేసిన పనికి పరిహారం పొందుతారు. సాంప్రదాయంగా ఉండే పని స్థలం ఉండదు. ఇది సమిష్టి, సామూహిక కృషి కాదు. ఉబెర్, ఓలా, పోస్టర్ తదితర ఫ్లాట్ఫారాలకు అనుసంధానంగా పనిచేసే వారితోపాటు, అనుసంధానం కానీ ఇతర కార్మికులు కూడా ఈ పద్ధతిలో పనిచేసే వారంత గిగ్ కార్మికులు అంటున్నారు. కానీ క్రమంగా, ప్లాట్ఫారంతో అనుసంధానం కాకుండా ఉండే గిగ్ కార్మికులు నిలదొక్కుకోవడం సాధ్యం కాదు. ఏదో ఒక యాప్ ప్రతిపాదన చేసే ప్లాట్ఫారంతో అనుసంధానం కావాల్సిందే. పూర్తిగా ఇదే జీవనాధారంగా పనిచేసే వారితోపాటు, పార్ట్ టైం ఆదాయం కోసం చేసే వారి సంఖ్య కూడా నిరంతరం పెరుగుతూనే ఉంది. ఇప్పుడిప్పుడే ఈ రంగంలో యువతులు కూడా ప్రవేశిస్తున్నారు. తెలంగాణలో 8 నుండి 10 లక్షలమంది గిగ్ కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో అత్యధికులు హైదరాబాద్ పరిసర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. వీధి పని స్వభావం స్థూలంగా అత్యంత అస్థిరమైన, అనిశ్చితమైంది. వీరికి కార్మిక చట్టాలు వర్తించవు. లేబర్ కోర్టు కూడా వీరి సమస్యలకు పరిష్కారం చూపలేదు. యాప్ ప్రతిపాదికన వీరితో పనిచేస్తున్న ప్లాట్ఫారాల యాజమాన్యాల మీద కూడా చట్టపరమైన పర్యవేక్షణ ఉండదు. వీరికి ఏ విధమైన చట్టాలు వర్తించవు. కార్మికులకు, వినియోగదారులకు మధ్య తాము మధ్యవర్తులుగానే సేవలందిస్తున్నామని ఆయా సంస్థల యాజమాన్యాలు తెలుపుతున్నాయి. ఈ కార్మికులతో తమకేమీ సంబంధం లేదని ఇప్పటికే స్పష్టంగా ప్రకటించారు. కార్మికుల గురించి ఎలాంటి బాధ్యత తీసుకోవడానికి వారు సిద్ధంగా లేరు. పైగా తాము సామాజిక సేవలు అందిస్తున్నామని, వీరికి ఆదాయమైన తప్ప బాధ్యతలు లేకుండా వ్యవహరించడం అత్యంత దుర్మార్గమైన చర్య. ఏ సంబంధం లేదంటూనే ఆన్లైన్లో కార్మికులను నియంత్రిస్తున్నారు. యాజమాన్యం నుండి ఏకపక్ష నియంత్రణ తప్ప, కార్మికులు సంప్రదించేందుకు, ఫిర్యాదు చేసేందుకు అవకాశం లేదు. కార్మికులుగా వీరికి గుర్తింపు, పని భద్రత, సెలవులు, వైద్యం, ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ లాంటి సామాజిక భద్రతలేవి వర్తించవు. పరిమిత ఆదాయం, అది కూడా స్థిరంగా ఉండదు. భౌతిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడిలు ఈ రంగంలో పనిచేసే వారికి పెరుగుతూ ఉన్నాయి. గిగ్ ఆర్థిక వ్యవస్థ గొప్ప ముందడుగుగా ప్రచారం జరుగుతున్నది. యువతకు కొత్త అవకాశాలు అందిస్తున్నామని వారు ప్రకటిస్తున్నారు. ఈ పనికి ముద్దుపేరు పెట్టి, యువతను మభ్యపెడుతున్నారు. కార్మికులు అని కాకుండా భాగస్వాములు (పార్టనర్స్) అని ముద్దు పేరుతో పిలుస్తున్నారు. నిజానికి బానిసలని కూడా వీరిని సంబోధించొచ్చు. వీరిని స్వతంత్ర కాంట్రాక్టర్లుగా చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. వీరు స్వతంత్రులుగా కనిపిస్తున్నప్పటికీ, స్వతంత్ర కార్మికుల కూడా లేరనేది సుస్పష్టం. ప్లాట్ఫారాల యజమానియాలా చుట్టూ, దిక్కులేని పక్షుల తిరగాల్సి వస్తుంది. మరో పద్యం లేకనే ఈ పనిలో యువత ఉండాల్సి వస్తుంది. ఈ పని ఎప్పుడైన ఉపయోగించుకోగలిగే విధంగా, కార్మికులకు అనువైనదిగా చెబుతున్నారు. కార్మికుల మీద ఎవరి నియంత్రణ, ఆధిపత్యం లేని స్వయం ప్రతిపత్తి ఉందంటున్నారు. తమ పని మీద తమకే అధికారం, పట్టు ఉంటుందని ప్రచారం జరుగుతున్నది. వెంటవెంటనే చెల్లింపులు జరుగుతాయని, ఎక్కువ సమయం పనిచేసి ఎంతైనా సంపాదించుకోవచ్చునని యువతను ఆకర్షిస్తున్నారు. పనిలో చేరడానికి ఎలాంటి అవరోధాలు లేవు, ఒక సెల్ ఫోన్, వాహనం, కనిష్ట స్థాయిలో చదువుకుంటే చాలు అని అంటున్నారు. ఉపాధి సమస్యలు, నిరుద్యోగ సమస్యల నుండి ప్రజల దృష్టి మరలించడానికి ఈ వాదనలు, పెట్టుబడిదారీ వ్యవస్థ వైఫల్యాలను కప్పిపుచ్చుకొని కోసమే ఈ ప్రచారాలు జరుగుతున్నాయి. గిగ్ కార్మికులు అభద్రతాభావంతో నిరంతరం సతమతమవుతున్నారు. అయినప్పటికీ వేగంగా విస్తరించడానికి రెండు కారణాలు. గిగ్ కార్మికులు అందించే సేవలు ప్రజలకు బాగా ఉపయోగపడుతుంది. చబక గాను, అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల వినియోగదారులు వీరి సేవలకు ఆకర్షితులవుతున్నారు. వినియోగదారులకు అది సౌకర్యంవంతమైనదే, కానీ గిగ్ కార్మికుల పాలిట శాపంగా తయారయింది. పెరుగుతున్న డిమాండ్ ను ఉపయోగించుకొని, ప్లాట్ ఫారాల యాజమాన్యాలు, యువత శ్రమను పీల్చి, పిప్పి చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు, బెదిరింపులు జరుగుతున్నప్పుడు వీరికి భద్రత లేదు. వినియోగదారులు డబ్బు చెల్లించకపోతే యాజమాన్యానికి బాధ్యత లేదు. పోలీసులు చలానా వేస్తే డ్రైవర్లు భరించాల్సి వస్తుంది. బుక్ చేసి మధ్యలో రద్దు చేస్తే, మినిమం చెల్లింపులు సైతం లేవు. వెయిటింగ్ చార్జి లేదు. రోడ్డు బ్లాక్ అయిన, ట్రాఫిక్ సమస్య ఏర్పడిన రేటు మారదు. పైపులు, కంకర, ఇసుక, పశువుల రవాణాకు వేర్వేరు వాహనాలు ఉపయోగించాలి. వాహనంలో అదనపులోడు, అదనపు ఎత్తు, పొడవు, సరుకు లోడు చేయడం చెత్త విరుద్ధం, అంగీకరించకపోతే డ్రైవర్ల అదే బాధ్యతగా క్యాన్సర్ చేస్తున్నారు. అంగీకరిస్తే పోలీసులు వేధిస్తున్నారు. ఒకే బండి, ఒకే కిరాయి తో ముగ్గురు, నలుగురు కస్టమర్ల నుండి సరుకు పికప్ బుక్ చేస్తున్నారు. లోడింగ్, అన్లోడింగ్ పనులు కూడా డ్రైవర్లే చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. ప్లాట్ ఫారం యాజమాన్యం కస్టమర్లకు వెయిటింగ్ టైం సౌకర్యం ఇస్తారు. ఆ భారం డ్రైవర్ల మీదే పడుతుంది. మంచి పోషకాహారం పెద్ద అపార్ట్మెంట్లలో 20 నుండి 30 నిమిషాలు వృధా అవుతుంది. ఎయిర్పోర్టుకు పోయేటప్పుడు చెల్లించే రేటు, తిరుగు ప్రయాణంలో ఇవ్వడం లేదు. గిగ్ కార్మికులకు టాయిలెట్స్, మంచినీరు, పార్కింగ్ స్థలం, నిలువ మీద వంటి అనేక సమస్యలు ఉన్నాయి. వారంలో కనీసం 75 గంటలు పనిచేసే, 60 శాతం పనితనం ప్రదర్శించిన వారికి మాత్రమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నారు. కానీ ఇందుకు అనేక ఆంక్షలు విధిస్తున్నారు. ఉదయం 10:00 నుండి సాయంత్రం 6 మధ్య లాగిన్ అయ్యింది మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. మిగిలిన సమయాలను తీసుకున్న బుకింగ్స్, లాగిన్ సమయం పరిగణలోకి తీసుకోరు. రోడ్డు ప్రమాదం జరిగితే ఆ వారంలో 72 గంటలు లాగిన్ అయి ఉంటేనే వర్తిస్తుంది. కొన్ని యాజమాన్యాలు తమకు, డ్రైవర్లకు మధ్య వెండార్స్ పేరుతో అందరితో ఒప్పందం చేసుకుంటున్నారు. దగ్గరి బుకింగ్స్ అన్ని వెండార్స్ పోతాయి. డ్రైవర్లను వెండార్స్ వైపు నెట్టుతున్నారు. కస్టమర్లు డ్రైవర్లకు నగదు చెల్లించినప్పటికీ, వీరు యాజమాన్యానికి ఆన్లైన్లోనే చెల్లించాలి, జమ చేయాలి. మొత్తం 2000 దాటితే బుకింగ్స్ ఆగిపోతాయి. చెల్లించిన తర్వాతనే మొదలవుతాయి. సాధారణంగా రేట్లు పెరుగుతూ ఉండాలి. డ్రైవర్ల ఆదాయం పెరుగుతూ ఉండాలి కానీ గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం సగానికి పడిపోయింది. యాజమాన్యాల వేధింపులకు అద్దు, అదుపు లేదు. బుకింగ్స్ ఒప్పుకోలేదని పేరుతో యాప్ ప్లాట్ఫారం నుండి సస్పెండ్ లేదా డిస్మిస్ చేస్తారు. ఎక్కువ బుకింగ్స్ క్యాన్సిల్ అయిన ఐడి బ్లాక్ చేస్తున్నారు. ఒకసారి సస్పెండ్ అయిన డ్రైవరు మళ్ళీ ప్లాట్ఫారంతో అనుసంధానం కావాలంటే పోలీసుల దగ్గర నుండి ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. ప్యాసింజర్ ఆటోలకు గూడ్స్ ట్రాన్స్పోర్ట్ బుకింగ్ ఇస్తున్నారు. ఒప్పుకోకపోతే సస్పెండ్ చేస్తున్నారు. ఒప్పుకుంటే పోలీసులు డ్రైవర్ల పై చాలాన్లు విధిస్తున్నారు. కొత్తలో డ్రైవర్లకు ఆకర్షణీ ఏమైనా ఆదాయం ఉంటుందని నమ్మించారు. క్రమంగా కస్టమర్లను ఆకర్షించేందుకు రేటు తగ్గిస్తూ వచ్చారు. కానీ యాజమాన్యం కమిషన్ మాత్రం పెంచుకోని పోతుంది. వెయిటింగ్ టైం కు కస్టమెర్ల మీద ఆధారంగా రేటు పెంచిన సందర్భాలలో కూడా ఆ డబ్బు యాజమాన్యమే తీసుకుంటున్నది. డ్రైవర్ చాలా దూరం ప్రయాణించిన తర్వాత, చివరి సమయంలో కస్టమర్ క్యాన్సల్ చేస్తే, కస్టమర్ మీద వేసే జరిమానా డబ్బు కూడా యాజమాన్యమే తీసుకుంటుంది. పెట్రోల్, డీజిల్ ఖర్చు భరించేది. సమయం నష్టపోతున్నది డ్రైవర్లు. తమ వాహనం మీద కంపెనీ అడ్వర్టైజ్మెంట్ స్టిక్కర్ వేయాలి. అందుకు యాజమాన్యం చెల్లించేది కేవలం వెయ్యి రూపాయలు కానీ, చిన్న గీతపడిన ఐదు నుండి 7వేల రూపాయలు ఖర్చుపెట్టి, నూతన స్టిక్కర్ వేయాలి. మార్కెట్లో ప్లాట్ఫారాల మధ్య పోటీలో మినిమయ దారులకు రకరకాల ఆఫర్లు ఇస్తూ, డ్రైవర్లు నష్టపోయే విధంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా కస్టమర్లు గమ్యం చేరిన తర్వాత ఫీడ్బ్యాక్ ఆప్షన్ పట్టించుకోరు. ఫీడ్ బ్యాక్ ఇవ్వకపోయిన, ఆదాయం మూత పెట్టి యాజమాన్యం మింగుతున్నది. కమిషన్కు ఆదనంగా యాజమాన్యాలు ప్లాట్ఫారం ఛార్జి పేరుతో అదనంగా 20 రూపాయలు డ్రైవర్లకు కోత పెడుతున్నారు. వీధి మధ్య పోటీలో కస్టమర్లను నిలుపుకునేందుకు, పెంచుకునేందుకు ప్రాధాన్యత ఇస్తూ, కష్టాలు డ్రైవర్లకు, లాభాలు యాజమాన్యాలకు అందే విధంగా నిబంధనలను రూపొందిస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో ప్రయాణికులు, డ్రైవర్లు గాయపడిన, వాహనం ధ్వంసం అయిన, ప్లాట్ ఫారం యాజమాన్యం కోసం మాత్రమే ప్రత్యమ్నాయ ఏర్పాటు చేస్తున్నారు. డ్రైవర్ల సమస్యలను పట్టించుకోరు. సమస్యలతో సతమతం అవుతున్న సమస్యలు డ్రైవర్లను వెంటాడుతున్నది. యాజమాన్యం సొంత వాహనాలకు, రెండార్స్ వాహనాల లీజుకు పెట్టిన వాహనాలకు వలస డ్రైవర్లను నియమించి, తక్కువ రేట్లతో పనిచేయించుకుంటున్నారు. లోడింగ్, అన్లోడింగ్ వంటి పనులు కూడా ఉచితంగా చేయించుకుంటున్నారు. ఒకే దేశం, ఒకే పన్ను విధానం కూడా యాజమాన్యాల దోపిడీకి బాగా ఉపయోగపడుతుంది. ఈ బాధలు భరించలేక ప్లాట్ఫారాల బంధం వదులుకొని, వ్యక్తిగతంగా వాహనాలు జరుపుకుందాం అనుకుంటే సాధ్యం కావడం లేదు. వ్యక్తిగతంగా రవాణా రంగంలో నిలదొక్కునే పరిస్థితి ప్రస్తుత పరిస్థితులలో లేదు. ఈ సాంప్రదాయ పద్ధతిలో బతకలేక, కొత్త పద్ధతిలో యాజమాన్యాల దోపిడీ, వేధింపులు తాగలేక డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్ని సమస్యలతో సతమతం అవుతున్న గిగ్ కార్మికుల పరిస్థితి నడి సముద్రంలో దిక్సూచి లేని నావలాగా తయారయింది. కార్మికు ఉద్యమానికి ఇదొక నూతన సవాలుగా నిలిచింది. ఈ సవాలను కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టి, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలి....



# సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన పల్లె....







**ఆలేరు డిసెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** వరంగల్ జిల్లా ఆత్మకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి విజయం కోసం టిపిసిసి ప్రధాన కార్యదర్శి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పల్లె శ్రీనివాస్ శనివారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డి తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

ఇసుక దిబ్బపై నందనవనం

## అణువణువూ అచ్చెరువొందించేలా




ప్రపంచ పర్యాటక ప్రదేశాల్లో దుబాయ్ ప్రత్యేకమైనది. ఎడారి దేశంలో వెలసిన ఈ అద్భుత నగరి భూతల స్వర్గంగా వినుతికెక్కింది. దుబాయ్‌లో ఉన్న ఆకర్షణీయమైన ప్రదేశాల్లో ఈ మిరాకిల్ గార్డెన్ ఒకటి. ప్రపంచంలో అతిపెద్ద సహజమైన పూల తోటగా రికార్డులకెక్కింది. సృజనాత్మకత మేళవింపుతో రూపుదిద్దుకున్న ఈ నందనవనంలో అణువణువూ అచ్చెరువొందిస్తుంది. బంతిపూలు, గులాబీలు ఇలా పూలజాతులను లెక్కించడం అందరికీ సాధ్యమేయ్యే పనికాదు. ఈ తోటకు ఏ రోజు వెళ్లినా సుమారు 15 కోట్ల విరులు పలకరిస్తాయంటే ఆశ్చర్యం కలగకమానదు. ఈ గార్డెన్ 72వేల చదరపు మీటర్ల వైశాల్యంలో విస్తరించి ఉంది. మర్మయోగి సినిమాలోని ఆరుద్ర పాట 'నవ్వుల నదిలో పువ్వుల పడవ' అన్నట్టే ఉంటుందీ ఉద్యానవనం. ఒక్క పడవే కాదు, పూల కోట, పూల గడియారం, ఎగబాకిన తీగలతో ఏర్పడిన సాఫ్ట్‌టాయ్స్ చూపు తిప్పుకోనివ్వదు. హృదయాకారంలో ఉన్న ఈ పూల వనం దారుల్లో నడుస్తూ ఉంటే 'ఇది మైమరపించే హాయి.. ఇక రానే రాదీ రేయి' అని ఆరుద్ర చెప్పిన అనుభూతే కలుగుతుంది! ప్రఖ్యాతమైన భవనాల నమూనాలను పూలతో నిర్మించిన ఈ గార్డెన్ పేరుకు తగ్గట్టుగానే మిరాకిల్!

**అబ్బో.. ఎన్ని వింతలో!**

వంద రకాలకుపైగా పూల జాతులు ఉన్న ఈ ఉద్యానవనంలో సృష్టిలో ఉన్న అన్ని రంగులూ కనువిందు చేస్తాయి. ఈ వన్నెల వనంలో ల్యాండ్ అయినట్లుగా ఉన్న ఎయిర్ బస్ 380 నమూనా కూడా పూల మొక్కలతోనే నిర్మించారు. ఈ సూపర్ జంబో ఎయిర్ క్రాఫ్ట్ కోసం అయిదు లక్షల పూల మొక్కలు ఉపయోగించారట. ఒక రూపం కోసం అత్యధిక పూలు వినియోగించిన నిర్మాణంగా ఇది గిన్నిస్ ప్రపంచ రికార్డుల్లోకి ఎక్కింది. ఇందులోనే ఉన్న బటర్ ఫ్లై పార్క్ మరింతగా అలరిస్తుంది. పూల వర్ణాలకు పోటీగా రంగురంగుల సీతాకోక చిలుకలు విరులపై వాలుతూ, గాల్లో తేలుతూ పర్యాటకులకు ఆనందాన్ని పంచుతాయి. కనువిందు చేసే ఈ దృశ్యాలు ప్రకృతి ప్రేమికులను మాత్రమే కాదు ఫొటోగ్రఫీలో రాణిస్తున్నవారికీ కేరాఫ్‌గా నిలుస్తున్నది. నవంబర్ నుంచి మే వరకు ఈ నందన వనానికి పర్యాటకులు తాకిడి అధికంగా ఉంటుంది. కాస్త చల్లదనం ఎక్కువగా ఉండే డిసెంబర్‌లో ఇక్కడ విరులు కొల్లలుగా పూసి అలరిస్తాయి. శని, ఆదివారాల్లో మాత్రమే ఈ పార్క్ తెరిచి ఉంటుంది.

## చలి కాలంలో మాత్రమే వేధించే డిప్రెషన్

ఇన్ఫోగ్రాఫిక్



భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు, గజగజా వణుకుతున్న తెలుగు రాష్ట్రాలు, మంచు దుప్పటిలో ఉత్తరాది ఇలాంటి పతాక శీర్షికలు చదివే సమయం వచ్చేసింది. నిజంగానే చలికి కొండలు సైతం వణికిపోతున్నాయి. ఆ చలి నుంచి తప్పించుకోవడం, దాని వల్ల వచ్చే అనారోగ్యాల గురించి వినడం సాధారణం. కానీ, చలి కాలంలో మాత్రమే వేధించే డిప్రెషన్ గురించి విన్నారా! అదే %హాఝుంశీఋశ్రీ ఖటటవవీఱజవ ఎఱంశీతీఎవతీ. చాలామంది తెలియకుండానే దీనితో బాధపడుతూ ఉంటారు. అది ఓ సమస్య అని తెలియక పోవడం వల్ల తీవ్రమైన కుంగుబాటుకు లోనవుతుంటారు. ఇంతకీ ఏమిటీ

**స్పష్టమైన కారణాలు**

చలికాలం పగటివేళలు తగ్గిపోతాయి. దీనివల్ల మన జీవగడియారం మీద ప్రతికూల ప్రభావం పడుతుంది. మన భావోద్వేగాలను నియంత్రించే సెరటోనిన్, మెలటోనిన్ అనే హార్మోన్ల ఉత్పత్తిలో లోటు ఏర్పడుతుంది. ఇక చలికాలం విటమిన్-డి లభ్యత కూడా తక్కువగా ఉంటుంది. ఈ లోటు మన నాడీవ్యవస్థ మీద ప్రభావం చూపుతుంది. ఈ కారణాలన్నిటితో మనిషిలో స్తబ్ధత ఏర్పడుతుంది. సహజంగానే డిప్రెషన్‌తో బాధపడుతున్నవారినీ, వంశపారంపర్యంగా ఈ సమస్య ఉన్నవారినీ ఈ మరింతగా ఇబ్బంది పెట్టవచ్చు. చలికాలంలో సూర్యకాంతి తగ్గడం వల్ల మాత్రమే కాదు సూర్యుడు ఆకాశంలో ఎంత తక్కువ సమయం ఉంటే ఈ ప్రభావం అంత ఎక్కువగా ఉంటుందని ఓ ముగ్గురు పరిశోధకులు చేసిన అధ్యయనంలో తేలింది.

ఇవీ లక్షణాలు

చాలామంది చలికాలం బద్ధకం సహజమే అనుకుని సరిపెట్టుకుంటారు. కానీ కాస్త జాగ్రత్తగా గమనిస్తే కొన్ని లక్షణాల వల్ల మనం తో ఇబ్బంది పడుతున్నామని తేలికగా గ్రహించవచ్చు. ఎంతసేపు పడుకున్నా బడలిక తీరక నిస్సత్తువగా తోచడం. ఏదో ఒకటి.. మరీ ముఖ్యంగా కార్బోహైడ్రేట్స్ (పిండి పదార్థాలు) ఎక్కువగా ఉండే స్వీట్స్ లాంటివి తినాలి అనిపించడం. ఇది బరువు పెరగడానికి కూడా కారణం అవుతుంది. ఏ పనీ చేయాలని అనిపించకపోవడం, జీవితం మీద ఆశ తగ్గకపోవడం ఆత్మహత్య లాంటి ఆలోచనలు రావడం. ఎందుకూ పనికిరానిమనే ఆత్మనూన్యతా భావం పెరిగిపోవడం, చిన్నచిన్న విషయాలకే అతిగా స్పందించడం. ఒకప్పుడు ఇష్టంగా చేసిన పనుల పట్ల కూడా శ్రద్ధ లేకపోవడం, ఏకాగ్రత లోపించడం. ఇలాంటి లక్షణాలు సుదీర్ఘకాలం పాటు కనిపిస్తే తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలి.

**చికిత్స ఉంది**

కౌన్సెలింగ్, లైట్ థెరపీ, యాంటి డిప్రెసెంట్స్ లాంటి మార్గాల ద్వారా సమస్యను తేలికగానే ఎదుర్కోవచ్చు. వ్యాయామం చేయడం, ఉదయాన్నే కాసేపు ఎండపట్టున ఉండటం, మంచి పోషకాహారం, నిరాశగా ఉన్నప్పుడు దాన్ని ఇతరులతో పంచుకోవడం, కాస్త కలుపుగోలుగా నలుగురితో కలవడం, నిర్దుష్టమైన లక్ష్యాలు పెట్టుకుని పనిలో నిమగ్నమవడం లాంటి చర్యలతో నుంచి ఉపశమనం పొందవచ్చు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ చలికాలంలో వచ్చే కార్తిక, మార్గశిర మాసాలలో పెద్దలు దీపాలకు ప్రాముఖ్యత ఇవ్వడం వెనుక కూడా ఇదొక కారణం ఉందని అంటారు. నువ్వులనూనె, ఆముదం, ఆవునెయ్యి లాంటివాటితో దీపారాధన చేయమని సూచిస్తూ ఉంటారు. వీటి సాంద్రత ఎక్కువ ఉంటుంది కాబట్టి వాటి నుంచి వచ్చే గాఢమైన వెలుతురు, వెచ్చదనం రెండూ కూడా మనసుకు సాంత్వన ఇస్తాయన్నది నమ్మకం. ఇదీ కబురు. కారణం, లక్షణాలూ, చికిత్సా అన్నీ తెలిశాయి కాబట్టి ఈ చలికాలం కాస్త జాగ్రత్తగా ఉందాం. రాకుంటే మంచిది. వస్తే అవలీలగా అధిగమిద్దాం!

## గంగా దారి పల్లి గ్రామ ప్రజలారా

## ఒక్కసారి అవకాశం ఇవ్వండిలిచిల్ల తిరుపతయ్య (శ్రీనివాస్)

బ్యాట్ గుర్తుకే మన ఓటు

**మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గ డిసెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** బడుగు బలహీన వర్గాల యువ నాయకుడు చిల్ల తిరుపతయ్య ( (శ్రీనివాస్) గారి గంగా దారిపల్లి గ్రామస్తులు భారీ మెజార్టీతో గెలిపించాలని గంగాధర్ పల్లి నాయకులు పిలుపునిచ్చారు. శనివారం రోజున గంగాధర్ పల్లి లో ప్రచారం జరిగింది బాలానగర్ మండల%శీ గంగాధర్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిల్ల తిరుపయ్య కు మద్దతుగా గంగాధర్ పల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. బ్యాట్ గుర్తుకే మన ఓటు ప్రజల అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తదితరులు కోరారు. ఈ సందర్భంగా జిల్లా తిరుపతయ్య ((శ్రీనివాస్) కుటుంబ సభ్యులను కలుసుకొని వారితో చర్చించారు. రాజకీయాల్లోకి వచ్చి గ్రామ సేవ కోసం కృషి చేస్తున్న జిల్లా తిరుపతయ్య ((శ్రీనివాస్) గెలుపు ఉద్యమాన్ని గ్రామానికి వారు భరోసా ఇచ్చారు. గ్రామానికి చెందిన కొంతమంది ప్రత్యేకంగా కలుసుకొని జిల్లా తిరుపతయ్య ((శ్రీనివాస్) ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరినట్లు తెలిపారు...

**బి వెంకట్ %ూూఱూఐఖ% అఖిల భారత ప్రధాన కార్యదర్శి. మీడియా సమావేశంలో మాట్లాడుతూ.....**

**బాపూజీపై నిజంగా గౌరవరం ఉంటే పేరు మార్పే కాదు ఉపాధికి 2.50 లక్షల కోట్ల నిధులు ఇవ్వాలి**

**ఆధార్ అనుసంధానం, రెండు పూటలా హాజరు, %ఖీజ% లాంటి వాటిని రద్దు చెయ్యాలి**

**పట్టణ ప్రాంతాలలో కూడా ఉపాధి కల్పన జరగాలి, ఉపాధి హామీని నిర్వీర్యము చేసే వైఖరి విరమించుకోవాలని**

**అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ డిమాండ్**




శనివారం ఢిల్లీ కేంద్రంలోని తెలంగాణ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బి వెంకట్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ లో ఇప్పటి వరకు ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూజ్య బాపూజీ చేరుస్తూ పూజ్య బాపు గ్రామీన్ రోజ్ గార్ యోజనగా పేరు మార్చుతున్నట్లు మోడీ ప్రభుత్వం ప్రకటించడం చాలా దారుణమని అన్నారు. ఆనాడు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి ఉన్నప్పుడే అసలైన అభివృద్ధని మహాత్ముడి కలను సాకారం చేయాలనే సంకల్పంతోనే ప్రజల ఆకాంక్ష మేరకు ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు పెట్టారని తెలిపారు. అందుకు అనుగుణంగనే మొదటి దశలో ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్ లో 4 శాతం నిధులు కేటాయించారని దానితో కొంత మేర గ్రామీణ పేదలకు మేలు జరిగింది వారు అన్నారు. మోడీ అధికార పగ్గాలు చేపట్టాక ఉపాధి హామీపై కక్ష కొట్టారని విమర్శించారు. చట్టాన్ని బలహీన పర్చేందుకు కొత్త కొత్త జీవోలకు రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ లో క్రమంగా నిధులను తగ్గిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో 1.37 శాతంకు కుదించారని, మెరిటెయల్ కు 10% కు మించి ఖర్చు చేయకూడదని చట్టంలో ఉన్న దానిని అతిక్రమించి 40 శాతంకు పెంచి కాంట్రాక్టర్లకు అనుకూలంగా ఉపాధి హామీని మార్చారని విమర్శించారు. చట్టానికి ఆధార్ ప్రామాణికమే కాదని సుప్రీం కోర్టుకు చెప్పిన ఉపాధి హామీ ఆధార్ కు అనుసంధానం చేసి కోటికి పైగా జాబ్ కార్డులు, 7 కోట్ల మంది ఉపాధి హామీని లబ్దిదారులకు రద్దు చేశారని వెంకట్ పేర్కొన్నారు. ఇప్పుడు %ఖీజ% పెట్టి మరో 27 లక్షల మందిని కూడా తొలిగించారని ఆవేదన వెలిబుచ్చారు. కొలతల వారీగా వేతనం ఇస్తూ రెండు పూటలు ఖచ్చితంగా పని చేయాలని ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. పని ప్రదేశాల్లో రెండు పూటలా ఉదయం 9, మధ్యాహ్నం 2 గంటలకు ఫోటోలు తీసి కేంద్ర ప్రభుత్వ పోర్టల్ కు అప్ లోడ్ చేయాలని ఒక పూటే చేస్తే సగం వేతనం, ఫొటోస్ అప్ లోడ్ చెయ్యక పోతే అసలు వేతనమే ఉండదని మోడీ ప్రభుత్వం నిర్ణయించిందని మరి కొలతలకు, రెండు పూటల ఫోటోలకు సంబంధ ఏమిటిని మోడీ ప్రభుత్వాన్ని వెంకట్ ప్రశ్నించారు..? దేశవ్యాప్తంగా 24 కోట్ల మందికి నెట్ సౌకర్యం లేదని %=దీ×% చెప్పింది. ఉన్న వారికి మారుమూల ప్రాంతాల్లో నెట్ సౌకర్యం కూడా సరిగా లేదని విషయము అందరికీ తెలుసునని అన్నారు. ఉపాధికి %ఖీజ%కి ఏమీ సంబంధం మనీ ప్రశ్నించారు. ప్రభుత్వ ఈ చర్యల వల్ల ప్రజలకు ఉపాధిపై ఆసక్తి తగ్గించి క్రమంగా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని కుట్ర తప్ప మరొకటి కాదని అన్నారు. అలాగే ఉపాధి హామీ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం వేతనాలు నిర్ణయించిన దానికన్నా రాష్ట్ర ప్రభుత్వాల వేతనాలు ఎక్కువగా ఉంటే వాటినే అమలు చెయ్యాలని ఉన్నదని తెలిపారు. కేరళ రాష్ట్రంలో 600 నుండి 800 వేతనాల రేటు ఉన్నావని. ఇంక అనేక రాష్ట్రాలో కేంద్ర ప్రభుత్వం నిర్ణ హించిన వేతనాల కంటే ఎక్కువ ఉన్న కేంద్రం అమలు చెయ్యటం లేదని తెలిపారు. నెలల తరబడి వేతనాలు విడుదల చెయ్యటం లేదని, పని ప్రదేశాల్లో సౌకర్యాలు, పనిముట్లు ఇవ్వాలని చట్టంలో ఉన్న మోడీ ప్రభుత్వం అమలు చెయ్యటం లేదని వెంకట్ ధ్వజం ఎత్తారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవటం లేదని చట్టానికి తూట్లు పొడుస్తూ పార్లమెంట్లో చర్చ లేకుండానే కేంద్రం ఆదేశాలు జారీ చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టంలో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా, మార్పు చెయ్యకుండా పేరు మార్చడం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయా అని ప్రశ్నించారు... ? %=ూూ% మొదటినుండి గ్రామీణ పేదలకు వ్యతిరేకంగా ఆధిపత్య కులాల కొమ్ము కాస్తున్నదని ఇప్పుడు ప్రభుత్య పగ్గాలే వారి చేతిలో ఉన్నాయి కాబట్టి ఉపాధి హామీ చట్టం ఉసురు పోసుకుంటున్నారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం మోసాలను కప్పి పుచ్చుకోవడానికి మహాత్మాముడి పేరుతో జిమ్మిక్కులు చేస్తున్నారని పేరు మార్పుతో మోదీ ప్రభుత్వం ఎల్లకాలం ప్రజలను మోసం చెయ్యలరని మీ ముసుగును తొలగించే సమయం వస్తుంది ఆశ భావం వ్యక్తం చేశారు.మోదీ ప్రభుత్వం లెక్కలను ఎంత తారుమరు చేసిన ప్రపంచ అసమానతల సూచిక దేశ పరిస్థితి కళ్ళకు కట్టినట్లు ఉంచిందిని, ప్రపంచంలో మన దేశం అన్నిటికన్నా అసమానతలు ఎక్కువగా ఉన్న దేశమని తెల్సి చెప్పింది చెప్పారు. సగం మంది ప్రజల సంపద కంటే ఒక పుడ్ బాల్ కోర్టుల పట్టే వారి సంపద మూడు రెట్లు ఎక్కువ అని పేర్కొంది. నిరుద్యోగం ఎంత ఆందోళన కలిగించే అంశంమో చెప్పింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న జనాభాకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఉపయోగపడే ఈ చట్టాన్ని చిత్త శుద్ధితో అమలు చేస్తే వచ్చే లాభం ప్రారంభ అనుభవాలు ఉన్నవి కాబట్టి పేరు మార్చి జాతిపిత మహాత్మాగాంధీ పేరు మీద లబ్ది పొందాలని తపన తప్ప మోదీ ప్రభుత్వంకు ఉపాధి హామీ చట్టంపై అభిమానం లేదని వెంకట్ తెలిపారు.

## తెలంగాణ ఏర్పాటులో మన్మోహన్ పాత్ర

90వ దశకంలో భారత్ తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణల్లో నాటి ప్రధాని పీవీ నరసింహారావుతో పాటు అప్పటి ఆర్థికశాఖ మంత్రి మన్మోహన్ సింగ్ పాత్ర మరువలేనిది. ఓ వైపు గల్ఫ్ సంక్షోభం, మరోవైపు విదేశీ మారక నిల్వలు తగ్గిపోయి దేశం సంక్లిష్ట పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నప్పుడు కేంద్ర ఆర్థికమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మన్మోహన్‌సింగ్%శా% 'సమయం వచ్చినప్పుడు భారత్‌ను ఎవరూ ఆపలేరు' అని బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఆయన అన్నట్టుగానే నాడు భారత ఆర్థికవ్యవస్థ అనతి కాలంలోనే నిలదొక్కుకున్నది. ఆర్థికపరంగా గాడితప్పిన దేశాన్ని అభివృద్ధి పట్టాలు ఎక్కించిన ఆ ర్థిక యోధుడికి భారతీయ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు. ముఖ్యంగా మన తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ మరువదు. ఎందుకంటే, 60 ఏండ్ల స్వరాష్ట్రం కల సాకారమవ్వడంలో ఆయన కృషి ఎనలేనిది. 2004లో కాంగ్రెస్‌తో కలిసి పోటీచేసిన తెలంగాణ రాష్ట్ర సమితి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో, కేంద్రంలోని యూపీఏ కూటమి సర్కార్‌లోనూ చేరింది. కూటమికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ మన్మోహన్ సింగ్‌ను ప్రధానమంత్రిగా ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదనకు కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర సమితి పూర్తి మద్దతునిచ్చింది. మన్మోహన్‌సింగ్ మంత్రివర్గంలో కేసీఆర్‌తో పాటు ఆలె నరేంద్ర చేరారు. ఆ తర్వాత జరిగిన మొదటి మంత్రివర్గ సమావేశంలో తెలంగాణ ఏర్పాటుపై చర్చ జరిగింది. దానికి నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ చాలా సానుకూలంగా స్పందించారు. ఆయన అనుకూల వైఖరి వల్లే రాష్ట్రపతి ప్రసంగంలోనూ తెలంగాణ ప్రస్తావన వచ్చిచేరింది. సోనియాగాంధీ నాయకత్వంలో ఉన్న యూపీఏ కూటమి తమ కామన్ మినిమం ప్రోగ్రాం (సీఎంపీ)లో కూడా తెలంగాణ అంశాన్ని చేర్చింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తాము సుముఖంగా ఉన్నామని యూపీఏ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఐదుగురు ఎంపీలతో తెలంగాణ రాష్ట్ర సమితి మన్మోహన్‌సింగ్‌ను ఎప్పుడు కలిసినా ఆశాభావంతో ఉండాలని ఆయన చెప్పేవారు. తెలంగాణ ఎంపీలు మన్మోహన్‌సింగ్‌ను ఎప్పుడు కలిసినా మన ప్రాంత సమస్యలను అడిగి తెలుసుకునేవారు. వాటి పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించేవారు. అలాగే మొదట కేసీఆర్‌కు నౌకాయాన శాఖ ఇవ్వాలని మన్మోహన్ సింగ్ నిర్ణయించారు. కేసీఆర్ తన కార్యాలయంలో పూజ కూడా పూర్తిచేసుకున్నారు. కానీ, అప్పటి డీఎంకే ఎంపీలు ఆ శాఖ తమ పార్టీకే ఇవ్వాలని మన్మోహన్‌సింగ్‌పై ఒత్తిడి తెచ్చారు. ఈ విషయమై మన్మోహన్‌సింగ్ దగ్గరికి వెళ్లిన కేసీఆర్ ఒక్కటే మాట చెప్పారు. 'మాకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యం. మంత్రి పదవులపై మాకు మక్కువ లేదు. మీరు ఏ శాఖ ఇచ్చినా తీసుకుంటా. కానీ, తెలంగాణ ఇవ్వండి' అని మన్మోహన్‌కు స్పష్టం చేశారు. దాంతో పరిస్థితిని అర్థం చేసుకున్నందుకు కేసీఆర్ భుజం తట్టి అభినందించిన మన్మోహన్%శా% తెలంగాణ ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకున్నారు.



నౌకాయాన శాఖను వదులుకున్న కేసీఆర్.. మన్మోహన్‌సింగ్ మంత్రివర్గంలో సుమా రు 10 నెలల పాటు ఎలాంటి శాఖ లేకుండా పనిచేశారు. ఆ తర్వాత నాటి కేంద్రప్రభుత్వం కేసీఆర్‌కు కార్మిక శాఖను కేటాయించింది. 2019 ఏప్రిల్ 8న ప్రొఫెసర్ సీహెచ్ హనుమంతరావు రచించిన ఓ పుస్తకాన్ని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఢిల్లీలో ఆవిష్కరించారు. ఆ సభలో తెలంగాణ అభివృద్ధి, ముఖ్యంగా రైతుబంధు, రైతుబీమా పథకాలపై ఆయన నాతో చర్చించడమే కాకుండా, ఆ పథకాలను కొనియాడుతూ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అభినందించారు. మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో కార్మిక శాఖ మంత్రిగా రెండేండ్లు పనిచేసిన కేసీఆర్ అనేక సంస్కరణలు చేపట్టారు. అంతేకాదు, తెలంగాణకు అనేక అభివృద్ధి ప్రాజెక్టులు తీసుకువచ్చారు. ముఖ్యంగా కేసీఆర్ కృషి వల్లే హైదరాబాద్-కరీంనగర్ (మనోహరాబాద్-కొత్తపల్లి) రైల్వే లైన్‌కు పునాదులు పడ్డాయి. పెద్దపల్లి-కరీంనగర్-జగిత్యాల -నిజామాబాద్ రైల్వే లైన్ కోసం కేసీఆర్ సహా తెలంగాణ ఎంపీలు పలుసార్లు నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను కలిసి వెంటనే భూసేకరణ, సర్వే పూర్తి చేసేలా ఒత్తిడి తీసుకువచ్చారు. అంతేకాదు, గోదావరిపై మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మింస్తున్న బాబ్లీ ప్రాజె క్టు, కృష్ణా జలాల పంపకంపై అప్పటి ఏపీ ముఖ్యమంత్రి రోశయ్య నేతృత్వంలో ప్రధాని మన్మోహన్ సింగ్‌ను అఖిలపక్ష నాయకులుగా మేం కలిశాం. కృష్ణా జలాల పంపకంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లేవనెత్తితే సావదానంగా విన్న మన్మోహన్‌సింగ్ నిష్పక్షపాతంగా జలాల పంపిణీ జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇక తెలంగాణ నుంచి గొప్ప ఆర్థికవేత్తగా ఎదిగిన మా మేనమామ డాక్టర్ సీహెచ్ హనుమంతరావు, మన్మోహన్ సింగ్ కలిసి పనిచేశారు. ఏడో ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్‌గా పనిచేసిన మన్మోహన్‌సింగ్‌తో సీహెచ్ హనుమంతరావు సభ్యులుగా పనిచేశారు. చాలా ఆర్థిక విధానాల్లో ఇరువురు కలిసి మేధోమథనాలు జరిపేవారు. ఆర్థిక సంఘం సభ్యుడిగా పనిచేసిన హనుమంతరావు సమర్థతను మన్మోహన్‌సింగ్ దగ్గరుండి చూశారు. అందుకే మన్మోహన్‌సింగ్ సర్కార్ 2004లో హనుమంతరావును పద్మభూషణ్ పురస్కారంతో సము న్నతంగా సత్కరించింది. తెలంగాణ ప్రకటన నుంచి మొదలుపెడితే పార్లమెంట్‌లో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు బిల్లు వరకు అప్పటి ప్రధానిగా మన్మోహన్ ఎంతో సహకరించారు. ముఖ్యంగా రాజ్యసభలో ఎదురైన అడ్డంకులను చాకచక్యంగా పరిష్కరించారు. రాజ్యసభలో వెంకయ్యనాయుడు విభజన బిల్లులో కొన్ని సవరణలు సూచించారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలని కోరారు. లేకుంటే విభజన బిల్లును అడ్డుకుంటామని ఆయన పరోక్షంగా హెచ్చరించారు. ఒకవేళ రాజ్యసభలో ఆ బిల్లు ఆమోదం పొందకపోతే మళ్లీ లోక్‌సభకే తిరిగి వెళ్లేది. తెలంగాణ ప్రజల నోటికాడి బుక్క కింద జారిపడే పరిస్థితి. ఈ అత్యయిక పరిస్థితులను గమనించి కేసీఆర్‌తో పాటు నేను సోనియాగాంధీ, నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను ప్రత్యక్షంగా కలిశాం. రాజ్యసభలో విభజన బిల్లు ఆమోదం పొందేలా చూడాలని మన్మోహన్‌సింగ్‌ను కోరాం. మా వినతి మేరకు మరునాడు ఉదయమే ఆయన రాజ్యసభకు చేరుకొని వెంకయ్యనాయుడు, అరుణ్‌జైట్లీ తదితరుల డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఏపీ విభజన బిల్లుకు మద్దతు ఇవ్వాలని వారిని కోరారు. బిల్లు ఆమోదానికి ముందు ప్రసంగించిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్%శా% తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రస్తావిస్తూ ఈ దేశం ఎలాంటి క్లిష్ట నిర్ణయాలైనా తీసుకోగలదని పేర్కొన్నారు. కేసీఆర్‌కు మాట ఇచ్చినట్టుగానే మన్మోహన్‌సింగ్ చివరి వరకు రాజ్యసభలోనే ఉండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు ఆమోదం పొందేలా చూశారు. తద్వారా తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం సాకార మైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.




## వలసల చిచ్చు ఇమిగ్రేషన్ విధానంపై రెండు వర్గాలుగా చీలిన ట్రంప్ టీమ్

ప్రతిభ ఆధారిత వలస విధానానికి ఎలాన్ మస్క్, శ్రీరామ్ కృష్ణన్, వివేక్ రామస్వామి మద్దతు

**వారి ముగ్గురిపై ట్రంప్ మద్దతుదారుల విమర్శలు**

అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శిబిరంలో చిచ్చు రేగింది. వలస విధానాలపై ఆయన అనుచరులు రెండుగా చీలారు. ప్రతిభ ఆధారిత వలస విధానానికి ఒక వర్గం మద్దతు ఇవ్వగా, కఠినమైన వలస విధానాలను అమలు చేయాలని మరో వర్గం వాదిస్తున్నది. కృత్రిమ మేధపై వైట్‌హౌస్ సీనియర్ పాలసీ అడ్వైజర్‌గా భారత సంతతికి చెందిన శ్రీరామ్ కృష్ణన్‌ను నియమించిన నాటి నుంచి ఈ వివాదం మొదలయ్యింది. ఇతర దేశాల నిపుణులకు ఇచ్చే గ్రీన్‌కార్డులపై పరిమితులు తొలగిస్తే బాగుంటుందని శ్రీరామ్ కృష్ణన్ అభిప్రాయపడటం వివాదానికి ఆజ్యం పోసింది.

**వారిని పార్టీ నుంచి తొలగించండి: మస్క్**

ట్రంప్‌కు కీలక మద్దతుదారుగా ఉన్న ఎలాన్ మస్క్ సైతం ప్రతిభ గల ఇతర దేశాల నిపుణులకు అమెరికా వీసాలు దక్కాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మస్క్ అభిప్రాయానికి ట్రంప్ శిబిరంలోని భారత సంతతి వ్యక్తి వివేక్ రామస్వామి మద్దతు ఇచ్చారు. వీరిపై పలువురు రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు విమర్శలు గుప్పించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన మస్క్. ద్వేషపూరిత, జాత్యాంహంకారం కలిగిన మూరు?లను పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559